RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 307, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 10 - ఫిబ్రవరి - 2027 , వెల రూ.5/-






## గత ప్రభుత్వ అప్పుల వల్ల అధిక వడ్డీలు చెల్లిస్తున్నారు

- ★క్షేత్రస్థాయిలో పర్యటించండి... విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు: సీఎం చంద్రబాబు
- ★హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై కీలక వ్యాఖ్యలు... అధికారులదే బాధ్యత అని హెచ్చరిక
- ★క్షేత్రస్థాయిలో పర్యటించి పాలన అమలును పరిశీలించాలని మంత్రులకు సూచన

అమరావతి: వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలైతే సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులనే బాధ్యుల్ని చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరించారు. మిగతా.. 2లో

### 37 ఏళ్ల సంప్రదాయాన్ని పక్కన పెట్టిన
## ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ



- వైమానికదళ అధికారులతో జరిగే సమావేశానికి హాజరుకాని ఖమేనీ
- 1989 నుంచి కొనసాగుతున్న సంప్రదాయం
- అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో

## 'అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి'

- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆలోచన చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే
- 'ప్రతి నెల 1వ తారీఖున ఉద్యోగుల జీతాలు జమ చేస్తున్నాం
- ఉద్యోగుల సంక్షేమానికి కోటి రూపాయల ప్రమాద బీమా అమలు



### పదేళ్లు తెలంగాణను పాలించిన
# బీఆర్ఎస్ చేసిందేమీ లేదు

మోదీ కచ్చితంగా బడాబాయే.. టీన్యూస్ జర్నలిస్టు ముఖంలో కేసీఆర్‌ను చూడలేను కదా

- ➢ఆయన దేశానికి ప్రధానమంత్రి కాబట్టి బడాబాయే అన్న రేవంత్ రెడ్డి
- ➢బీఆర్ఎస్ నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం
- ➢ఈగిల్ టీమ్‌కు చెప్పవలసి వస్తుందేమోనన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్: నరేంద్ర మోదీ దేశానికి ప్రధానమంత్రి కాబట్టి ఆయన కచ్చితంగా బడాబాయినే అని, ముఖ్యమంత్రి చోటాబాయి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీని బడాబాయి అన్నారు కదా అని ఒక మీడియా ప్రతినిధి ప్రశ్నించగా, ముఖ్యమంత్రి స్పందించారు. ప్రధాని కాబట్టి ఆయన బడాబాయే అని చెప్పారు. ఇంగ్లీష్‌లో బిగ్ బ్రదర్ అంటారని, మిగతా.. 2లో



## మున్సిపల్ ఎన్నికలకు.. మోదీకి ఏం సంబంధం?

- మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు
- భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలి
- 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా?
- 'పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు మిగతా.. 2లో

## బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలు..!

ఫ్యూచర్స్ మార్కెట్‌లో వెండి దాదాపు 5 శాతం మేర పెరిగింది



హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ.1.60 లక్షలు పలుకుతుండగా.. వెండి ధర రూ.2.70 లక్షల పైనే కొనసాగుతోంది

## స్వయం సహాయక సంఘాల కోసం 'స్వయం' పేరుతో ప్రత్యేక బ్రాండ్



- ●రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం
- ●రూ.300 కోట్లతో ఎస్టీపీల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన

అమరావతి: రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో కీలక సమావేశం నిర్వహించారు. ఐదో బ్లాకులో జరిగిన ఈ సమావేశంలో ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, గ్రీన్ కవర్ వంటి పలు అంశాలపై ఆయన మిగతా.. 2లో

### సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు..
# ప్రభుత్వ ప్రగతి నివేదిక ఇదే

204 అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణతో పేదల ఆకలి తీరుస్తున్నాం

- ●రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని ప్రకటన
- ●మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి
- ●గత ప్రభుత్వ హయాంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ ధ్వంసమైందని విమర్శ
- ●2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్న చంద్రబాబు



అమరావతి: సంక్షేమ పథకాల అమలు నుంచి భారీ పెట్టుబడుల ఆకర్షణ వరకు తమ ప్రభుత్వ పాలన దార్శనికతను, భవిష్యత్ లక్ష్యాలను ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూనే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను, మిగతా.. 2లో

### విజయానికి క్రమశిక్షణే పునాది
## విద్యార్థులకు ప్రధాని

- 'పరీక్షా పే చర్చ'లో దేశ నిర్మాణంపై విద్యార్థులకు మోదీ పాఠాలు
- వికసిత భారత్ గురించి విద్యార్థులు ఆలోచించడంపై ప్రధాని మోదీ హర్షం
- అన్నం వృథా చేయకపోవడం దేశ నిర్మాణంలో భాగమే
- 'పరీక్షా పే చర్చ'లో విద్యార్థులతో ముచ్చటించిన ప్రధాని మోదీ



ఢిల్లీ: 10, 12వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే 'వికసిత భారత్' నిర్మాణం గురించి ఆలోచిస్తుండటం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్తు లక్ష్యాలపై యువత దృష్టి సారించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇవాళ 'పరీక్షా పే చర్చ 2026' రెండో ఎపిసోడ్‌లో మిగతా.. 2లో



### అన్న ఎన్టీఆర్‌ను, చంద్రబాబును చూశాం
## కానీ ఇలా ఎవరూ మాట్లాడలేదు

- రేవంత్ రెడ్డిలా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదన్న కేటీఆర్
- కేసీఆర్‌ను, కార్యకర్తలను తిడితే ఊరుకునేది లేదని హెచ్చరిక
- రెండేళ్ల తర్వాత పాతాళంలో దాక్కున్నా ఊరుకునేదని వ్యాఖ్య

హైదరాబాద్: అన్న ఎన్టీఆర్‌ను, ఆ తర్వాత చంద్రబాబు, వైఎస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్‌లను చూశామని, కానీ రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని మనం చూడలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హామీల గురించి అడిగితే 'లాగులో తొండలు విడిచిపెడుతా', మిగతా.. 2లో

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం

- ●రాష్ట్ర వ్యాప్తంగా 48 గంటల సైలెంట్ పిరియడ్ అమల్లోకి వచ్చింది
- ●ఈ నేపథ్యంలో మైకులు మూగబోయాయి. ర్యాలీలు, సభలు నిలిచిపోయాయి
- ●ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్



హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం అధికారికంగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 48 గంటల సైలెంట్ పిరియడ్ అమల్లోకి మిగతా.. 2లో

### పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు

అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దు

- క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందే
- ●నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదు
- ●అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయి
- ●అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలి



అమరావతి: క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సూచించారు. మిగతా.. 2లో

### విజయానికి క్రమశిక్షణే పునాది
## విద్యార్థులకు ప్రధాని స్పష్టీకరణ

ఢిల్లీ: 10, 12వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే 'వికసిత భారత్' నిర్మాణం గురించి ఆలోచిస్తుండటం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్తు లక్ష్యాలపై యువత దృష్టి సారించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇవాళ 'పరీక్షా పే చర్చ 2026' రెండో ఎపిసోడ్‌లో భాగంగా ఆయన దేశవ్యాప్తంగా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడులోని కోయంబత్తూరుతో పాటు పలు ప్రాంతాల విద్యార్థులతో ప్రధాని సంభాషించారు. 2047 నాటికి దేశాభివృద్ధికి దోహదపడాలనే విద్యార్థుల ఆసక్తిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందిన దేశాల పౌరులలో ఉండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. "ఇంట్లో భోజనం చేసేటప్పుడు ప్లేటులో ఒక్క మెతుకు కూడా వృథా చేయకుండా తినడం అలవాటు చేసుకోండి. ఇలా దేశంలోని ప్రతి ఒక్కరూ చేస్తే ఎంత ఆహారం ఆదా అవుతుందో ఊహించండి. ఇలాంటి చిన్న పనులే బలమైన, బాధ్యతాయుతమైన భారత నిర్మాణానికి పునాదులు వేస్తాయి" అని మోదీ విద్యార్థులకు వివరించారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రెడ్ లైట్ పడినప్పుడు ఆగడం వంటి చిన్న విషయాలు కూడా వ్యక్తిగత క్రమశిక్షణకు నిదర్శనమని ప్రధాని తెలిపారు. స్ఫూర్తి, ప్రేరణ వంటివి విజయానికి కేవలం అదనపు హంగులు మాత్రమేనని, కానీ క్రమశిక్షణే దానికి అసలైన పునాది అని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో విడతగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి 4.5 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు రావడం విశేషం. పరీక్షల ఒత్తిడిని తగ్గించడంతో పాటు దేశ ప్రగతిలో తమ పాత్ర గురించి విద్యార్థులను ఆలోచింపజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్.. అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం

అమరావతి: ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగింది. గత 19 నెలల ప్రభుత్వ పాలన, పథకాల అమలు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, గడిచిన 19 నెలల్లో రాష్ట్రాన్ని అగాధం, అంధకారం నుంచి బయటపడేశామని, కుప్పకూలిన వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టగలిగామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే తొలి ప్రాధాన్యమని ఆయన పునరుద్ఘాటించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని ముఖ్యమంత్రి తెలిపారు. 'తల్లికి వందనం' ద్వారా తల్లుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.10 వేల కోట్లు జమ చేశామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న 'స్త్రీశక్తి' పథకం ద్వారా రాష్ట్రంలో మహిళల మొబిలిటీ పెరిగిందని, ఇప్పటివరకు 4.29 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని వివరించారు. దీనివల్ల ప్రస్తుతం ఉన్న బస్సుల ఆక్యుపెన్సీ కూడా గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతులకు రూ. 6,310 కోట్ల ఆర్థిక సహకారం అందించామని తెలిపారు. వీటితో పాటు 'దీపం 2.0' ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలెండర్లు, 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల ద్వారా రూ.58 వేల కోట్ల ఆర్థిక చేయూత అందించినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, డిమాండ్‌కు అనుగుణంగా పంటలు పండించేలా రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామని చంద్రబాబు అన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా, కోస్తా తీరాన్ని ఆక్వా కల్చర్‌లో అగ్రగామిగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఒకవేళ దురదృష్టవశాత్తు ఎవరైనా ఆత్మహత్యకు పాల్పడితే, ఆ కుటుంబాలను ఆదుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడం ద్వారా నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటున్నామని, ప్రతీ మూడు నెలలకోసారి పనుల పురోగతిపై బేరీజు వేస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌చార్జ్ మంత్రులు కూడా ఇదే వేగంతో క్షేత్రస్థాయిలో పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు. "సంక్షేమ పథకాలు అవసరమా అనే చర్చ సరికాదు. పేదలను ఆదుకోవడానికి సంక్షేమ పథకాలు కచ్చితంగా అవసరమే" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## హాంకాంగ్ మీడియా టైకూన్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష

ఢిల్లీ: హాంకాంగ్‌లో ప్రజాస్వామ్య ఉద్యమానికి మద్దతుగా నిలిచిన మీడియా దిగ్గజం, 'యాపిల్ డైలీ' పత్రిక వ్యవస్థాపకుడు జిమ్మీ లాయ్‌కు స్థానిక కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 78 ఏళ్ల జిమ్మీ లాయ్‌పై జాతీయ భద్రతా చట్టం కింద ఈ తీర్పు వెలువడింది. హాంకాంగ్‌లో ఈ చట్టం కింద విధించిన అత్యంత కఠినమైన శిక్ష ఇదే కావడం గమనార్హం. విదేశీ శక్తులతో కుమ్మక్కై చైనా, హాంకాంగ్‌లపై ఆంక్షలు విధించేలా కుట్ర పన్నారని, దేశద్రోహపూరిత కథనాలను ప్రచురించారని జిమ్మీ లాయ్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఈ ఆరోపణలపై విచారణ జరిపిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆయనను దోషిగా నిర్ధారించింది. 2019 నాటి ప్రజాస్వామ్య అనుకూల నిరసనల తర్వాత ఈ కుట్రలకు జిమ్మీ లాయ్ "మాస్టర్‌మైండ్"గా వ్యవహరించారని కోర్టు పేర్కొంది. 2020లో బీజింగ్ ప్రభుత్వం హాంకాంగ్‌లో వివాదాస్పద జాతీయ భద్రతా చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ఈ చట్టం కిందనే జిమ్మీ లాయ్‌ను అరెస్టు చేసి విచారించారు. మరో కేసులో గత రెండేళ్ల నుంచి ఆయన జైలు శిక్ష అనుభవిస్తుండడంతో, ఈ తాజా తీర్పుతో ఆయన మరో 18 ఏళ్లు జైల్లోనే గడపాల్సి ఉంటుందని జడ్జి పేర్కొన్నారు. ఈ తీర్పుపై జిమ్మీ లాయ్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అత్యంత కఠోరమైన, క్రూరమైన శిక్ష అని ఆయన కుమారుడు సెబాస్టియన్ అన్నారు. "ఈ వయసులో ఈ శిక్ష ఆయన ప్రాణాలకు ముప్పు" అని పేర్కొన్నారు. తన తండ్రి ఆరోగ్యం క్షీణిస్తోందని, ఈ శిక్షతో ఆయన జైల్లోనే అమరుడవుతారని కుమార్తె ఆవేదన వ్యక్తం చేశారు.

## పదేళ్లలో చంద్రుడిపై నగరం.. స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన

ఢిల్లీ: టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ మరో సంచలన ప్రకటన చేశారు. అంగారకుడిపై మానవ ఆవాసాల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్న ఆయన ఇప్పుడు తన ప్రణాళికల్లో కీలక మార్పు చేసినట్లు తెలిపారు. రాబోయే పదేళ్లలోపే చంద్రుడిపై స్వయం సమృద్ధితో కూడిన నగరాన్ని నిర్మించడంపై స్పేస్‌ఎక్స్ ఇప్పటికే దృష్టి సారించిందని వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. అంగారకుడితో పోలిస్తే చంద్రుడిపై నగరాన్ని నిర్మించడం చాలా వేగంగా సాధ్యమవుతుందని మస్క్ వివరించారు. మానవ నాగరికత భవిష్యత్తును కాపాడటానికి చంద్రుడిపై స్థావరం ఏర్పాటు చేయడమే వేగవంతమైన, సులువైన మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. అంగారకుడికి వెళ్లాలంటే గ్రహాల అనుకూలత కోసం 26 నెలలు ఆగాలని, ప్రయాణానికి ఆరు నెలలు పడుతుందని తెలిపారు. కానీ, చంద్రుడిపైకి మాత్రం ప్రతి 10 రోజులకు ఒకసారి స్పేస్‌క్రాఫ్ట్‌ను పంపవచ్చని, ప్రయాణానికి కేవలం రెండు రోజులే పడుతుందని పేర్కొన్నారు. దీనివల్ల నగర నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయవచ్చని అన్నారు. అయితే, అంగారకుడిపై నగరం నిర్మించే ప్రణాళికను పూర్తిగా విరమించుకోలేదని మస్క్ స్పష్టం చేశారు. "రాబోయే 5 నుంచి 7 ఏళ్లలో మార్స్ నగరంపై కూడా పనులు ప్రారంభిస్తాం. కానీ, ప్రస్తుతానికి మాత్రం నాగరికత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చంద్రుడిపై నగర నిర్మాణానికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నాం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. స్పేస్‌ఎక్స్ లక్ష్యం ఎప్పటికైనా జీవాన్ని, చైతన్యాన్ని నక్షత్రాలకు విస్తరించడమేనని ఆయన పునరుద్ఘాటించారు.

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం అధికారికంగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 48 గంటల సైలెంట్ పిరియడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మైకులు మూగబోయాయి. ర్యాలీలు, సభలు నిలిచిపోయాయి. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచారం జరగకుండా ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు చేపట్టింది. ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అనంతరం 13న ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతుంది. మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, 2,996 వార్డులకు పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సమాయత్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా 8,203 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్ల సంఖ్య 52.43 లక్షలు కాగా, అందులో మహిళా ఓటర్లు 26.80 లక్షలు, పురుష ఓటర్లు 25.62 లక్షలు ఉన్నారు. ఈసారి బ్యాలెట్ పేపర్ల ద్వారానే ఓటింగ్ జరగనుంది. అందుకోసం 16,301 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశారు. పోలింగ్, కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 25,000 మంది పోలీసులను బందోబస్తులో నియమించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 1,900గా గుర్తించగా అత్యంత సమస్యాత్మక కేంద్రాలు 1,400గా గుర్తించారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సీసీటీవీ మానిటరింగ్‌తో పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రి పంపిణీ పూర్తయింది. స్ట్రాంగ్ రూమ్‌లలో 24 గంటల భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు.

### 'అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి'

ఖమ్మం: 'అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆలోచన చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. (సోమవారం, ఫిబ్రవరి 9వ తేదీ) ఖమ్మం జిల్లా మధిరలో మీడియా సమావేశం నిర్వహించారు భట్టి. 'ప్రతి నెల 1వ తారీఖున ఉద్యోగుల జీతాలు జమ చేస్తున్నాం. ఉద్యోగుల సంక్షేమానికి కోటి రూపాయల ప్రమాద బీమా అమలు చేస్తాం. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎన్ని వేల కోట్లయినా ఇస్తాం. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఇప్పటికే రూ.27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లబ్ధిదారుల తరఫున ప్రభుత్వం చెల్లిస్తుంది. రేషన్ కార్డులతో కుటుంబ సభ్యులకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ. ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంపు. 2047 విజన్ డాక్యుమెంట్ తో తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యం. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ చేరింది. ప్రజా ప్రభుత్వం వచ్చాక పట్టణాల్లో శాంతియుత వాతావరణం నెలకొంది. పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ కృషి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ ఐటీఐ కేంద్రాలు ఏర్పాటు. మధిరలో వరద నీరు నివారించేందుకు భారీ రిటైనింగ్ వాల్ నిర్మాణం. వైరా నదిని టూరిజం ప్రాజెక్టుగా అభివృద్ధి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కేబుల్ విద్యుత్ సరఫరా పనులు.మై మధిర క్లీన్ అండ్ గ్రీన్ ఉండేలా ప్రణాళికలు అమలు' అని భట్టి స్పష్టం చేశారు.

## గత ప్రభుత్వ అప్పుల వల్ల అధిక వడ్డీలు చెల్లిస్తున్నారు

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ పాలసీలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయో తెలుసుకునేందుకు మంత్రులు, కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పాలసీలు సమర్థవంతంగా అమలైతేనే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం అమరావతి సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల రాష్ట్రం 14 శాతం అధిక వడ్డీతో అప్పులు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక క్రమశిక్షణను గాడిలో పెట్టి, రాష్ట్ర క్రెడిట్ రేటింగ్ పెంచడం ద్వారా వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు రుణాలను రీషెడ్యూల్ చేస్తున్నామని వివరించారు. ప్రతి ఐదేళ్లకు జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి

ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు. జూలై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ పూర్తి చేయాలని, 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించారు. గర్భిణుల్లో సిజేరియన్లు తగ్గించి, సాధారణ ప్రసవాలు పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. మాతాశిశు సంరక్షణ కోసం 'కేర్ అండ్ గ్రో' కార్యక్రమాన్ని, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించాలని చెప్పారు. రాష్ట్ర జనాభా నిర్వహణ కోసం మార్చి నాటికి 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకురానున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యారంగంలో ఒత్తిడి లేని విద్యావిధానం అమలు చేయాలని, పదో తరగతి ఫలితాల్లో మెరుగుదలకు 100 రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆత్మహత్యలు జరగకూడదని, నూతన ఆవిష్కరణలకు స్వేచ్ఛాయుత వాతావరణం ఉండాలని అభిప్రాయపడ్డారు.

### నీటి సంరక్షణ, అభివృద్ధిపై కీలక సూచనలు

రాష్ట్రంలోని 38 వేలకు పైగా ఉన్న చిన్న నీటిపారుదల చెరువులను పరిరక్షించాలని, భూగర్భ జలాలను 'నీటి బ్యాంకు' తరహాలో వాడాలని సూచించారు. పారిశ్రామిక కాలుష్యంతో జలాలు కలుషితం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అల్లూరి జిల్లా లంబసింగిలో కుంకుమ పువ్వు సాగు, ఏలూరు సమీపంలో కోకో సిటీ ఏర్పాటు వంటి వినూత్న ప్రాజెక్టులకు అవకాశాలున్నాయని, వీటిని ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు.. మోదీకి ఏం సంబంధం?

మొదటి పేజి తరువాయి

తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. "పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు.

### దక్షిణాదికి తీవ్ర అన్యాయం

తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలకు భాజపా తీవ్ర అన్యాయం చేస్తోంది. బిహార్ ఒక్క రూపాయి పన్ను చెల్లిస్తే.. రూ.6.16 కేంద్రం ఇస్తోంది. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఏ రోజైనా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాట్లాడారా? మనకు అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదు. మనం చెల్లించిన నిధులు తిరిగిస్తే చాలు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోంది" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు

## స్వయం సహాయక సంఘాల కోసం 'స్వయం' పేరుతో ప్రత్యేక బ్రాండ్

మొదటి పేజి తరువాయి

దిశానిర్దేశం చేశారు. నాణ్యమైన ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్ జోడిస్తేనే మెరుగైన మార్కెట్ సాధ్యమవుతుందని, ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల కోసం 'స్వయం' అనే పేరుతో ప్రత్యేక బ్రాండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బ్రాండ్ ద్వారా వారి ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుందన్నారు. అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండ్ తీసుకురావాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించాలని ఆదేశించారు. నగరాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్ల (ఎస్టీపీ) నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలన్నారు. రూ.300 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, దీనికి అవసరమైన నిధులను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) సమకూరుస్తుందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పేరుకుపోయిన చెత్తను (లెగసీ వేస్ట్) వేగంగా తొలగించాలని స్పష్టం చేశారు.

### 50శాతం పచ్చదనమే లక్ష్యం

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఉగాది నుంచి పాఠశాలల్లో దేశీయ వృక్ష జాతుల పెంపకంపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. తీరప్రాంత కోత నివారణకు ఉపముఖ్యమంత్రి చేపట్టిన ప్రాజెక్టును అభినందించిన సీఎం, కోతను అరికట్టడంతో పాటు రైతులకు ఆదాయం అందించేలా ఆర్కిడ్స్ సాగును ప్రోత్సహించాలని సూచించారు.

### పదేళ్లు తెలంగాణను పాలించిన
## బీఆర్ఎస్ చేసిందేమీ లేదు

మొదటి పేజి తరువాయి

తాను హిందీలో చెప్పానని అన్నారు. 'మీరు టీ న్యూస్ జర్నలిస్టు అయినంత మాత్రాన మీ ముఖంలో నేను కేసీఆర్‌ను చూడను కదా. జర్నలిస్టుగానే చూస్తాను. అలాగే ప్రధానిని ప్రధానిగానే చూస్తాను.. ఆయన పెద్దన్నే' అని అన్నారు. మీ సారంతా ఇంగ్లీష్ నాకు రాదంటూ టీన్యూస్ జర్నలిస్టును ఉద్దేశించి ముఖ్యమంత్రి సరదాగా అన్నారు.

### ఈగల్ టీమ్‌కు చెప్పాలేమో

పదేళ్లు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ చేసిందేమీ లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ పదేళ్లు నిధులు, అధికారం వారి చేతిలోనే ఉందని, అప్పుడేం చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుల చేతుల్లోనే కీలక శాఖలు ఉన్నాయని గుర్తు చేశారు. వారు ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే వచ్చేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కేసీఆర్ ఇప్పటి వరకు సభకు రాలేదని, ఇప్పుడు వార్డుల్లో బీఆర్ఎస్ వారిని గెలిపిస్తే వారు అభివద్ధిని అడ్డుకుంటారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల్లో అహంకారం, విషం చిమ్మడం, విద్వేషపూరిత ప్రసంగాలు, రెచ్చగొట్టే మాటలు తప్ప ఏమీ లేదని అన్నారు. వారు స్థాయి మరిచి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని, చూస్తుంటే వారి గురించి ఈగల్ టీమ్ గురించి చెప్పాలేమోనని అన్నారు. గంజాయి లేదా కొకైన్ తీసుకుని మాట్లాడుతున్నారా అని అడగాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. మానసిక రోగం, ఉన్మాదంతో అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేశారని అన్నారు. విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ 2014 నుంచి 2022 వరకు బీజేపీ తెచ్చిన ప్రతి చట్టానికి మద్దతు పలికిందని ఆరోపించారు. 2014 నుంచి 2021 వరకు రాజ్యసభలో బీజేపీకి మెజారిటీ లేదని, కానీ రైతు వ్యతిరేక నల్ల చట్టాలు, జీఎస్టీ, నోట్ల రద్దు వంటి చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. నోట్ల రద్దు అద్భుతమని సభలో కేసీఆర్ చెప్పారని, జీఎస్టీని అభినందించారని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంగా మార్చుకున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారని, కానీ చర్యలేమీ తీసుకోలేదని అన్నారు.

### అన్న ఎన్టీఆర్‌ను, చంద్రబాబును చూశాం
## కానీ ఇలా ఎవరూ మాట్లాడలేదు

మొదటి పేజి తరువాయి

'లాగులో తొండలు విడిచిపెడుతా', 'గుడ్లు పీకి గోటీలు ఆడుతా', 'పేగులు తీసుకుని మెడలో వేసుకుంటా' అని అంటున్నారని, కానీ ఇంతమంది ముఖ్యమంత్రులను మనం చూసినా వారెవరూ ఇలా మాట్లాడలేదని అన్నారు. భూపాలపల్లి, పరకాలలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అసలు ఆయన రద్దు చేయడానికి, జిల్లాను ఆయన చేశాడా అని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే భూపాలపల్లి ప్రజలు వీపు చింతపండు చేస్తారని కేటీఆర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిడితే ఊరుకునేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. "నీ టైమ్ అంతా రెండేళ్లే. ఆ తర్వాత గులాబీ జెండా ఎగురుతుంది. ఆ తర్వాత నువ్వు పాతాళంలో దాక్కున్నా వదిలి పెట్టం, పొట్టోడా. కేసీఆర్‌తో పాటు మా కార్యకర్తలను అంటే ఊరుకునేది లేదు" అని అన్నారు. తిడితే తనను, ఇతర నాయకులను తిట్టుకోవచ్చని, కానీ కేసీఆర్‌ను, బీఆర్ఎస్ కార్యకర్తలను తిడితే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎంతమంది దేవుళ్లు ఉంటే అంతమంది దేవుళ్లను మొక్కుకున్నా అధికారంలోకి వచ్చాక వదిలి పెట్టేది లేదని అన్నారు. ఆయన పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదని, లాగుల తొండల్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో పాలన పక్కకు పెట్టి కుంభకోణాలకు తెరలేపారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు. సింగరేణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బావమరిది కలిసి దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ప్రజలను ఆ పార్టీ నాయకులు ముంచుతారని హెచ్చరించారు. రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, రైతుబంధు పెంపు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే హామీలు అమలవుతాయని ఓటర్లకు సూచించారు.

## పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు

మొదటి పేజి తరువాయి

క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు. తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభమయ్యాయని పవన్ తెలిపారు.

## సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు.. ప్రభుత్వ ప్రగతి నివేదిక ఇదే: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూనే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను, అధికార దుర్వినియోగాన్ని ఎండగట్టారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామని, గత ప్రభుత్వం వీటిని రద్దు చేసి పేదవాడి కడుపు కొట్టిందని విమర్శించారు. గత పాలనలో జరిగిన భూ అక్రమాలపై ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. "తాడేపల్లి ప్యాలెస్ వద్ద హెలిపాడ్ కోసం ఒక ప్రైవేటు భూమిని అక్రమంగా 22ఏ నిబంధన కింద చేర్చారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఈ స్థాయిలో అధికారాన్ని దుర్వినియోగం చేయడం దారుణం. ఇది కేవలం తాడేపల్లికే పరిమితం కాలేదు, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటివి జరిగాయి" అని వ్యాఖ్యానించారు. దీనికి పరిష్కారంగానే భూవివాదాలు లేని పకడ్బందీ సర్వే ప్రక్రియను చేపట్టామని, క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని తెలిపారు.

### 2027 నాటికి పోలవరం పూర్తి.. 20 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

రాష్ట్ర అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరిస్తూ, పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్‌ను గత పాలకులు ధ్వంసం చేయడం వల్ల, ఇప్పుడు దాని పునర్నిర్మాణానికి అదనంగా రూ.1000 కోట్లు ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు శ్మశానం, ఎడారి అని విమర్శించిన అమరావతిని వచ్చే మూడేళ్లలో దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా (మోస్ట్ లివబుల్ సిటీ) తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పన, పారిశ్రామిక ప్రగతిపై మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను, 5,757 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టులతో ఏపీ రూపురేఖలు మారనున్నాయని అన్నారు. అధికారులంతా టీమ్ స్పిరిట్‌తో పనిచేసి, ప్రభుత్వ పాలన ప్రజలకు వేగంగా అందేలా చూడాలని (స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్) పిలుపునిచ్చారు. రైతుల కోసం మార్కెట్ జోక్యం, ధాన్యం కొనుగోళ్లకు తక్షణ చెల్లింపులు, రోడ్ల నిర్మాణం, ఇంటింటికీ కుళాయి, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ వంటి పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. 2026-27 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ ఉండాలని అధికారులను ఆదేశించారు.

## ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలి నేతలతో సీఎం రేవంత్

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలు..!

ఢిల్లీ: బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. ఇటీవల భారీగా పతనం అయిన ఈ రెండు లోహాల ధరలు మళ్లీ పైకెళుతున్నాయి. ఫ్యూచర్స్ మార్కెట్‌లో వెండి దాదాపు 5 శాతం మేర పెరిగింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో (ఎంసీఎక్స్) వెండి కిలో మార్చి నెల కాంట్రాక్ట్ 4.74 శాతం మేర పెరిగి రూ.2,61,745కి చేరింది. అంటే రూ.11 వేలు పెరిగింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర ఏప్రిల్ కాంట్రాక్ట్ 1.3 శాతం పెరిగి రూ.1,57,540కి చేరింది. అంటే దాదాపు రూ.2 వేలు పెరిగింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ మళ్లీ 5 వేల డాలర్ల మార్కు దాటింది. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి ఔన్సు పసిడి ధర 5004 పలుకుతుండగా.. వెండి ఔన్సు 81 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ.1.60 లక్షలు పలుకుతుండగా.. వెండి ధర రూ.2.70 లక్షల పైనే కొనసాగుతోంది. బంగారం, వెండిలో ఇటీవల భారీ కరెక్షన్ కారణంగా ధరలు దిగొచ్చాయి. వెండి ఏకంగా సగం వరకు పతనం అయ్యింది. దీంతో కనిష్ఠాల వద్ద ట్రేడర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభిస్తోందని అనలిస్టులు పేర్కొంటున్నారు. డాలర్ విలువ పతనం కావడమూ మరో కారణం. మరోవైపు చైనా సెంట్రల్ బ్యాంక్ వరుసగా 15వ నెల కూడా పెద్ద మొత్తంలో పసిడిని కొనుగోలు చేయడంతో బంగారానికి డిమాండ్ పెరిగింది. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ, ద్రవ్యోల్బణ గణాంకాలు ఫెడరల్ రిజర్వ్ పరపతి విధాన నిర్ణయాలు.. బంగారం, వెండి ధరలను ప్రభావితం చేయొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ రెండు లోహాల్లో ఇటీవల భారీస్థాయిలో కుదుపు రావడానికి చైనా ట్రేడర్ల స్పెక్యులేటివ్ ట్రేడింగే కారణమని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు.

### 37 ఏళ్ల సంప్రదాయాన్ని పక్కన పెట్టిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

ఇరాన్: ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ 37 ఏళ్ల సంప్రదాయాన్ని బద్దలు కొట్టారు. 1989 నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 8న వైమానికదళ అధికారులతో జరుగుతున్న సమావేశానికి ఈసారి హాజరు కాలేదు. ఇరాన్ ఇంటర్నేషనల్ రిపోర్ట్ ప్రకారం, ఈ సమావేశం 1979 ఫిబ్రవరి 8న వైమానిక దళ అధికారులు రూహుల్లా ఖమేనీకి విధేయత చూపిన రోజును గుర్తుచేస్తుంది. కోవిడ్ సమయంలో కూడా ఖమేనీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసారి ఆర్మ్డ్ ఫోర్సెస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దోల్రహీం మౌసవి వైమానిక దళ అధికారులతో సమావేశమయ్యారు. అమెరికాతో విభేదాలు ముదిరిన నేపథ్యంలో, భద్రతా కారణాల రీత్యా ఈ కార్యక్రమానికి ఖమేనీ దూరంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. యూఎస్ నిమిట్జ్-క్లాస్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ యూఎస్ఎస్ అబ్రహం లింకన్ అరేబియన్ సముద్రంలో ఉంది. జోర్డాన్‌లోని ముఫఫ్ఫక్ సల్తి ఎయిర్ బేస్‌కు డజన్ల కొద్దీ ఎఫ్-15 ఫైటర్ జెట్లు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్, ఎ-10సి థండర్‌బోల్ట్ ×× గ్రౌండ్ అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్ చేరాయి. రెడ్ సీలో యూఎస్ డిస్ట్రాయర్ యూఎస్ఎస్ డెల్బర్ట్ డి బ్లాక్, గల్ఫ్‌లో ఎంక్యూ-4సి ట్రైటన్ సర్వైలెన్స్ డ్రోన్ కూడా కనిపించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో, ట్రంప్ ఇరాన్‌పై దాడి చేసే అవకాశం ఉందని భయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఆరోగ్య రక్షణ -పర్యావరణ పరిరక్షణ కోసం ఈ -సైకిళ్లు పంపిణీ -నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



నేటి శుభోదయ చిత్తూరు జిల్లా నగరి : మన ఆరోగ్య రక్షణ కు, పర్యావరణ పరిరక్షణ కోసం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సబ్సిడీ తో ఈ -సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. విజయపురం మండలం నందు ఈ -సైకిళ్ల ను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం సైకిల్ నడిపి ఉత్సాహ పరిచారు.

## ఖో ఖో లో తృతీయ స్థానం సాధించిన ఒప్పిచర్ల విద్యార్థులు




నేటి శుభోదయ 9 ఫిబ్రవరి పల్నాడు జిల్లా కారంపూడి : ఉమ్మడి గుంటూరు జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు పల్నాటి వీరుడు శ్రీ కన్నెగంటి హనుమంతు పేరున స్మారక ఖో ఖో క్రీడా పోటీలు ఉమ్మడి జిల్లా స్థాయిలో నకరికల్లు లోని అక్షర ఇంగ్లిష్ మీడియం చల్లగుండ్ల నందు నిర్వహించారు. ఇందులో భాగంగా కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు ఖోఖో సీనియర్ బాలుర విభాగం లో తృతీయ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియం శౌరిబాబు తెలిపారు. ఖో ఖో లో తృతీయ స్థానం సాధించన విద్యార్థుల ను సోమవారం పాఠశాల లో జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయులు వాల్యా నాయక్, హనుమంతురావు, నిర్మల, రామాదేవి, అబ్దుల్ రఫీ, బలరాం, కిరణ్ కుమారి, సీతామహాలక్ష్మీ,రెడ్ అంకయ్య, అపర్ణ,యశోద దేవి,నాసర్ భీ, పెద్దబ్బాయి, అనుపమ, సంధ్యారాణి, పూజిత, పోలయ్య లు మరియు విద్యార్థిని,విద్యార్థులు అభినందనలు తెలియజేశారు విద్యార్థులు క్రీడలు మరియు చదువు లో గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారని గ్రామస్థులు, గ్రామ పెద్దలు విద్యార్థుల కు అభినందనలు వెల్లువెత్తారు



## రైతు భోజనశాలను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



నేటి శుభోదయ 9 ఫిబ్రవరి పల్నాడు జిల్లా వినుకొండ : వినుకొండ పట్టణం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా రైతు మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు భోజనశాలను ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గారు ప్రారంభించారు.జీవీ గారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. పట్టణానికి వచ్చే రైతులకు ఈ భోజనశాల ఎంతగానో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. జనసేన నాయకులు శ్రీనివాసరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి తిరుణాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



నేటి శుభోదయ 9 ఫిబ్రవరి - పల్నాడు జిల్లా వినుకొండ: ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న మన్నేపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి తిరుణాలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ గారి కార్యాలయంలో తిరుణాల ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని, తిరుణాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ గారు మాట్లాడుతూ తిరుణాల సమయంలో తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, జనసేన నాయకులు నిస్సంకర శ్రీనివాసరావు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం

### ఈ వారం దాత స్వర్గీయ గారి కంచర్ల సుందర రామ్మూర్తి, సీతారత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు కంచర్ల బ్రదర్స్ ఆర్థిక సహాయంతో



కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 9 నేటి శుభోదయం: జగ్గంపేట లో స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత జగ్గంపేట మండలం మల్లి శాల గ్రామానికి చెందిన స్వర్గీయ కంచర్ల రామ్మూర్తి సీతారత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు కంచర్ల వీర కుమారస్వామి, వీరభద్రరావు, శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ధాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం కంచర్ల రామ్మూర్తి సీతారత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు కంచర్ల బ్రదర్స్ ఆర్థిక సహాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని తొందరలోనే గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ వద్ద ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులుజీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, దేవరపల్లిమూర్తి, మల్లిశాల సర్వసిద్ధి నూకరత్న లక్ష్మణరావు, శిరసాని సింగర రావు, పల్లికొండ భద్రం, అన్నవరం రిటైర్డ్ పి ఆర్ ఓ తులా రాము,దాపర్తిసీతారామయ్య, వేములకొండ జోగారావు, పీలమహేష్, నలమాటి ఆనంద్, బద్ది సురేష్, నశీ ద్ల చిరంజీవి, కోడూరి రమేష్, బండారు నాని తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా “ఓపెన్ డే “

కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 9 నేటి శుభోదయ: జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ రోజు ఓపెన్ డే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల మరియు ఇతర జూనియర్ కళాశాలల రెండవ సంవత్సరం ఇంటర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కళాశాలలో అందుబాటులో ఉన్న బి.ఏ., బి.కాం., బి.ఎస్సి. తదితర కోర్సులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సౌకర్యవంతమైన తరగతి గదులు, సమగ్ర ప్రయోగశాలలు, గ్రంథాలయం మరియు విద్యార్థుల



అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాలు మరియు ఉపకార వేతనాల గురించి కూడా తెలియజేశారు. విద్యార్థులు కళాశాలలోని వివిధ విభాగాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలను సందర్శించి అవగాహన పొందారు. ఆయా విభాగాల అధ్యాపకులు అందుబాటులో ఉన్న




కోర్సులు, భవిష్యత్ ఉపాధి అవకాశాలు మరియు ఉన్నత విద్య అవకాశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలల నుండి విచ్చేసిన అధ్యాపకులు మాట్లాడుతూ కళాశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు, లబోరేటరీలు, డిజిటల్ తరగతి గదులు నేటితరం విధ్యావిదానం ఆచరిస్తూ విధ్యను అందిస్తున్న ఈ కళాశాల అధ్యాపకులకు శిరస్సువంచి నమస్కరిస్తూ విధ్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థులు కళాశాల వాతావరణాన్ని పరిశీలించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ.సి. హెచ్. బాలరాజు, ఐ. క్యూ.ఏ.సి కో-ఆర్డినేటర్ డా. పి.వి.వి. సత్యా నారాయణ, కెమిస్ట్రీ ఆద్యాపకులు వి. మల్లికార్జున శర్మ, తెలుగు ఆధ్యాపకులు డా. డి. సత్యలత, గణిత ఆధ్యాపకులు సి. హెచ్. ఝాన్సీదేవి, ఫిజిక్స్ ఆద్యాపకులు వి. గోపాలకృష్ణ, కామర్స్ ఆద్యాపకులు డా.జి. సురేష్, పి.పద్మ శేఖర్ మరియు కె.వెంకట రావు, హిస్టరీ ఆద్యాపకులు ఆర్. శ్రీను, జువాలజీ ఆధ్యాపకులు పి.శ్రీనివాస రావు,బోటని ఆధ్యాపకులు పి. నవీన, కంప్యూటర్ ఆద్యాపకులు వి.దేవి ప్రసన్న, ఇతర అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం కప్ ఆటల పోటీలో విజేతలుగా నిలిచిన మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థులు




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 09:): మహేశ్వరం నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలలో మహేశ్వరం మోడల్ స్కూల్ నుంచి విద్యార్థులు వాలీబాల్ కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు పాల్గొని విజేతలుగా నిలిచారు. నేనావత్ నిఖిత వాలీబాల్ లో, పిల్లి భాగ్యలక్ష్మి వాలీబాల్, కబడ్డీ విభాగాల్లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పిడి తేజని... ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## నందుపల్లి గ్రామంలో గ్రామ సభ దేశపాగ నరసింహ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 09:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో.. గ్రామ సర్పంచి దేశపాగ నరసింహ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీకి విడుదలైనటువంటి నిధులను ఏ విధంగా ఖర్చు చేయాలి అనే విషయంపై గతంలో చేపట్టిన పనులు మరియు చేపట్టబోయే పనుల గురించి చర్చించడం జరిగింది జిపి జిఎఫ్ నిధులు చెల్లించుటకు గ్రామస్తులు ఆమోదం పొందడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ షేక్ ఎజాస్ మరియు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి జానయ్య మరియు గ్రామస్థాయి అధికారులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## అక్రమ ఇసుక రవాణా లారీ పట్టివేత

దమ్మపేట ప్రతి నిధి నేటి శుభోదయ-: అచ్చుతాపురం క్రాస్ రోడ్ వద్ద ఆంధ్ర ప్రాంతంలోని కొవ్వూరు నుంచి తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ఒక లారీని అధికారులు పట్టుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే తనిఖీలు నిర్వహించిన స్థానిక అధికారులు లారీని నిలిపివేసి పరిశీలించారు. పరిశీలనలో తెలంగాణ ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు నిర్ధారణ కావడంతో, లారీని మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు తనిఖీలు మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు తెలిపారు.

## షాద్‌నగర్ 7వ వార్డులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన

### ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు

### యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ సమక్షంలో బలమైన ప్రచారం

### బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా శ్రేణులు ఏకతాటిపైకి



షాద్ నగర్ **(నేటి శుభోదయ):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి ఈశ్వర్ రాజు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు, యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సర్పంచ్ నరేష్‌తో పాటు వార్డు సభ్యులు మాధవులు, దశరథ్, ఆసిఫ్, మహేష్, సురేష్ యాదవ్, పోలేపోగు మాధవ్, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలను చైతన్యపరిచారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకే మన ఓటు, అభివృద్ధికే మన మద్దతు అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ ప్రచారంతో 7వ వార్డులో బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం నెలకొంటున్నట్లు కనిపిస్తోంది

## తెలంగాణలో సర్పంచ్‌కు అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత

### పౌష్టికాహార నాణ్యత, పంపిణీ తనిఖీకి సర్పంచ్ ఛైర్మన్ గా 11 మంది సభ్యులతో కమిటీ

దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ-: తెలంగాణలోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించింది. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగా గాడితప్పింది. చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్ఎం, స్కూల్ సైన్స్ టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ కమిటీ ప్రధాన విధి.

## అంతర్జాతీయ వేదికపై షాద్‌నగర్ కీర్తి పతాకం

### ఒక్కొక్కరే ఛాంపియన్... అందరూ గోల్డ్ మెడలిస్టులే

### న్యూ పవర్ అకాడమీకి 19 బంగారు పతకాల పంట

### మాస్టర్ అహ్మద్ ఖాన్ శిక్షణలో శిష్యుల శక్తి ప్రదర్శన




షాద్ నగర్, నేటి శుభోదయ: సరూర్‌నగర్ స్టేడియంలో ఎన్‌డీఎఫ్ఎంఏఏ ఫౌండేషన్ ప్రెసిడెంట్ పీవీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కరాటే ఒ కుంపు-- టైక్వాండో ఛాంపియన్‌షిప్ ఘనంగా జరిగింది. ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి సుమారు 2,000 మంది విద్యార్థులు పాల్గొని కరాటే, కుంపు, టైక్వాండో విభాగాల్లో తమ ప్రతిభను చాటారు. శారీరక దృఢత్వం, మానసిక క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే వేదికగా ఈ పోటీలు నిలిచాయి.ఈ పోటీల్లో షాద్‌నగర్ న్యూ పవర్ కుంపు కరాటే అకాడమీ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఘన విజయం సాధించారు. మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్లీ) శిక్షణలో తయారైన 19 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని అందరూ ప్రథమ స్థానాల్లో నిలిచి అత్యుత్తమ బంగారు పతకాలు గెలుచుకున్నారు. ఈ విజయంతో షాద్‌నగర్ పేరు అంతర్జాతీయ స్థాయిలో మార్మోగింది.ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ, మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో శక్తితో పాటు ఆత్మవిశ్వాసం, స్వీయ నియంత్రణ, జీవన విలువలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థుల విజయం వెనుక కఠిన శిక్షణ, క్రమశిక్షణతో కూడిన సాధన, నిరంతర ప్రోత్సాహమే ప్రధాన కారణమని క్రీడా నిపుణులు తెలిపారు. విజేతలను ప్రముఖులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



## సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీల ప్రారంభం




సంగారెడ్డి, ఫిబ్రవరి 9 నేటి శుభోదయ ప్రతినిధి : సీఎం కప్-2025 జిల్లా స్థాయి క్రీడా పోటీలను సోమవారం సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడలు, సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలను గ్రామస్థాయి నుంచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి, మండలస్థాయి మరియు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ జిల్లాస్థాయి పోటీలు నేడు మరియు రేపు మొత్తం రెండు రోజులపాటునిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ స్థాయిలలో ప్రతిభ చాటిన క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలకు హాజరయ్యారని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు అఖిలేష్ రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభను చాటి సంగారెడ్డి జిల్లాను మొదటి స్థానంలో నిలిపి సంగారెడ్డి జెండా ఎగురవేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా స్థాయిలో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, బాస్కెట్బాల్, హ్యాండ్బాల్, కరాటే, వుష కిక్ బాక్సింగ్, ఫుట్బాల్, ప్రేస్లింగ్, జూడో, బాక్సింగ్ నందు క్రీడాకారులకు క్రీడలు నిర్వహించడం జరిగిందనీ ,ఈ క్రీడలలో 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో మొదటి , రెండవ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.జి.యఫ్. సెక్రెటరి శ్రీనివాస్ , టి.ఎన్.జి.ఓ మరియు అథ్లెటిక్ సెక్రెటరీ జావిద్ అలీ , హ్యాండ్బాల్ సెక్రెటరి విజయ్ , స్విమ్మింగ్ సెక్రెటరి శశ్వంత్ , బాల్ బ్యాడ్మింటన్ విజయ్ బాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

### నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్




నేటి శుభోదయ ,చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం,: నగరి నియోజకవర్గంలోని నింద్ర , విజయపురం మండలాలలో ని స్థానిక పరిషత్ కార్యాలయాలలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు. విజయపురంలో ఎలక్ట్రానిక్ ఈ – సైకిల్ ను ఉత్సాహంగా ఎమ్మెల్యే భాను ప్రకాష్ నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయా మండలాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, సంబంధిత బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్లు, గోకులం షెడ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, పూర్తి అయిన పనులకు సంబంధించిన పేమెంట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే నింద్ర మండల పరిధిలోని గ్రామాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలన్న ఉద్దేశంతో చెత్త సేకరణ కోసం గ్రామ పంచాయతీలకు ఈ–ఆటోలు, రిక్షాలను పంపిణీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తెలిపారు అనంతరం విజయపురం మండలంలో ఉజ్వల దీపం పథకం కింద లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్ ను పంపిణీ చేశారు. డ్వాక్రా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలో అందిస్తున్న ఎలక్ట్రానిక్ ఈ సైకిల్ ను లబ్ధిదారులకు అందించారు.

# సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

### రంజాన్ మాసం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 09 నేటి శుభోదయ: రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.తన ఛాంబర్ లో సోమవారం జిల్లా అధికారులతో సమావేశమై,రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు,కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు.ఎలాంటి ఇబ్బందులు,లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు,మండల కేంద్రాలు,గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు.ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు,పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు,సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ,నిరంతరం పర్యవేక్షణ



చేయాలని ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూడాలని,వీధి దీపాల మరమ్మతులు జరిపించాలన్నారు.బోర్లు,పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు.అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రార్థనా మందిరాల వద్ద మసీదులు,ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వైద్య శిబిరాలు,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు.ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి,జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్,డీపీఓ శ్రీనివాస్ రావు,డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు





ఖమ్మం, నేటి శుభోదయ ::: పిఆర్పిఏ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా పిఆర్టియు సంఘ కార్యాలయంలో పి ఆర్ పి ఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, సీనియర్ కార్యకర్త సాదు లక్ష్మణరావు చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో మోత్కూరు మధు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్స్ కు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేసి, వారికున్న సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి ఆర్ టి యు సంఘ వ్యవస్థాపకులు కీర్తిశేషులు సామినేని హిమవంతరావు కుమారుడు సామినేని రమేష్ దంపతులను ఘనంగా సత్కరించారు. పి ఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ జిపిఎఫ్, జిఐఎస్, సరెండర్ లీవ్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని, పిఆర్సి ను వెంటనే ప్రకటించాలని, బకాయిలో ఉన్న డి.ఎ లను విడుదల చేసి, హెల్త్ కార్డ్స్ ని అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.



ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ వై వి , పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, కందుల వెంకట నరసయ్య, చిత్తలూరి ప్రసాద్, గుడిపూడి శ్రీనివాస్, లింగం సతీష్, వినోద్, పి కొండలరావు ,కొత్త శ్రీనివాసరావు, ఎం సీతారామయ్య, జగన్మోహన్రావు, మోహన్ దాస్, సైదయ్య, జి. నారాయణ, ఎస్ జగన్ మోహన్ రావు, తాత రాఘవయ్య, వీరభద్రరావు, దామోదర్ రెడ్డి, ఎం కాంతారావు, నాగేశ్వరరావు, మాధవరావు, పెద్ద సంఖ్యలో పిఆర్పిఏ, పిఆర్టియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బలరామకృష్ణని కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం సమర్పించిన అంగన్వాడీలు...



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. రాజమహేంద్రవరంలోని ఎమ్మెల్యే స్వగృహంలో అంగన్వాడీలు ఆయనతో మాట్లాడారు. వారు చిరకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించి ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న తమ ఇబ్బందులను, సమస్యలను ఆయన ముందు మొరపెట్టుకున్నారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే బలరామకృష్ణ స్పందిస్తూ త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# ఉపాధ్యాయ గౌరవానికి చిరునామా పిఆర్టియు టిఎస్

ఖమ్మం, నేటి శుభోదయ ::: పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల హక్కులు , గౌరవం , ఆత్మగౌరవం కోసం అంకితభావంతో అహర్నిశలు పోరాడుతున్న సంఘం పిఆర్టియు టిఎస్ . ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఖమ్మం జిల్లా పిఆర్టియు భవనంలో అత్యంత ఘనంగా నిర్వహించ బడ్డాయి . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు సంఘ జెండాను ఆవిష్కరించి ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రను స్మరింపజేశారు . ఈ సందర్భంగా స్వర్గీయ సామినేని హేమవంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘ వ్యవస్థాపక సభ్యులు , ఉద్యమానికి మార్గదర్శకులైన సామినేని హేమంతరావు ఆశయాలను , సామల యాదగిరి కృషిని నాయకులు గుర్తు చేసుకున్నారు . ఒకప్పుడు ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయులుగా





వివక్షకు గురైన పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను , ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా గౌరవప్రదమైన స్థాయికి తీసుకువచ్చిన సంఘంగా పిఆర్టియు టిఎస్ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని వక్తలు పేర్కొన్నారు . ఉపాధ్యాయ గౌరవమే లక్ష్యంగా , హక్కుల సాధననే శ్వాసగా సాగిన ఈ సంఘ ప్రస్థానం నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు . ఈ సమావేశానికి పిఆర్పిఏ రాష్ట్ర అధ్యక్షులు కందుల వెంకట నరసయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోత్కూరి మధు , పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వై.వి.) , జిల్లా కార్యదర్శి పిల్లలమర్రి ఏడుకొండల రావు , ఏఐఎఫ్టీవో జాతీయ ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్ , పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యులు గిలకత్తుల వెంకటరమణ , ఉపసంపాదకులు కె.వి. రమణ , 22 మండలాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు , గౌరవ పిఆర్పిఏ రాష్ట్ర , జిల్లా బాధ్యులు , పిఆర్టియు సంఘ సభ్యులు , గౌరవ రిటైర్డ్ పి ఆర్ టి యు కుటుంబ సభ్యులు పాల్గొని ఈ వేడుకను జయప్రదం గావించారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల హక్కుల సాధనలో పిఆర్టియు టిఎస్ పోషించిన పాత్ర అనిర్వచనీయమని పేర్కొన్నారు . సమస్యల సాధనలో ముందుండి పోరాడే మొనగాడి సంఘం పిఆర్టియు అని , ఉపాధ్యాయులను గౌరవప్రదమైన స్థాయికి తీసుకువచ్చిన ఘనత ఈ సంఘానిదేనని కొనియాడారు . ఉపాధ్యాయ ఉద్యమంలో నిలకడ , నిరంతరత్వం , వ్యూహాత్మక పోరాటం పిఆర్టియు టిఎస్ ప్రత్యేకతలని స్పష్టం చేశారు . పిఆర్పిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోత్కూరి మధు మాట్లాడుతూ ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుబంధంగా లేకుండా ఏ ఒక్క వర్గ ప్రయోజనాలకు పరిమితం కాకుండా , విద్యావ్యవస్థలో పని చేసే ప్రతి ఒక్కరి సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కార దిశగా ముందుకు సాగుతున్న ఏకైక సంఘం పిఆర్టియు టిఎస్ అని తెలిపారు . ఈ స్వతంత్ర ధోరణే సంఘాన్ని మరింత బలంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు . పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ వై.వి. మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే శ్వాసగా , అనుక్షణం వారి సమస్యల పరిష్కారానికి పనిచేసిన ఘన చరిత్ర పిఆర్టియు టిఎస్ కే సొంతమన్నారు . ఉపాధ్యాయుల విశ్వాసమే ఈ సంఘానికి అసలైన బలమని అన్నారు . నేడు 70 వేలకుపైగా క్రియాశీల సభ్యులతో , రాష్ట్రంలోని అన్ని మండలాల్లో కార్యవర్గాలను ఏర్పాటు చేసుకుని , మండల , జిల్లా , రాష్ట్ర కార్యవర్గాల సమన్వయంతో సమస్యల సాధనలో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్న సంఘం పిఆర్టియు టిఎస్ అని తెలిపారు . ఏ ఐ ఎఫ్ టి ఓ జాతీయ ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సంఘంగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ సంఘం . 1971 నుంచి నేటి వరకు “ఇంతింతై వటుడింతై” అన్నట్లు నిరంతరం విస్తరిస్తూ , బలపడుతూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వర్గీయ సామినేని హేమంతరావు ( మాజీ ఎమ్మెల్సీ ) కుమారుడు సామినేని రమేష్ దంపతులు , కుమార్తె ద్రౌపది దంపతులు, కుటుంబ సభ్యులు హాజరై నివాళులర్పించారు. వారి ఆశయాలను గుర్తు చేసుకున్నారు . సంఘ నిర్మాణంలో హేమవంతరావు ఎదుర్కొన్న కష్టాలను వివరించారు . భారీ సంఖ్యలో పిఆర్టియు అభిమానులు హాజరై పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియ జేసుకుంటూ పి ఆర్ టి యు సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్న నినాదాలతో సభా ప్రాంగణమంతా ప్రతిధ్వనించింది .

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్,పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 09 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం సందర్శించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి,తాగునీటి వసతి,వైద్య శిబిరం,





అల్పాహారం, భోజన వసతి,షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని,చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా,లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ సామాగ్రి,ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు.స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ హాళ్ళను సైతం పరిశీలించిన కలెక్టర్,సీ.సీ టీవీలు ఏర్పాటు చేయాలని,ఒక్క సెకను కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంపులు,వీల్ చైర్లు అందుబాటులో ఉండాలన్నారు.బీ.ఎల్.ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు సమాచార వివరాలతో కూడిన స్లిప్పులను వంద శాతం పంపిణీ చేసేలాపర్యవేక్షణ చేయాలన్నారు.అనంతరం కలెక్టర్ మామిడిపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సదుపాయాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు.అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ఎంతో అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలోని మూడవ తరగతి గదిని కలెక్టర్ సందర్శించి, విద్యార్థులకు ఆంగ్లం సబ్జెక్టుపై కొద్దిసేపు బోధించారు.పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేశారు.తన వెంట తెచ్చిన చాక్లెట్లను కలెక్టర్ స్వయంగా చిన్నారులకు పంచిపెట్టారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,స్థానిక అధికారులు ఉన్నారు.

# ఈ నెల 12న హైదరాబాద్‌లో “తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ”

### ఉద్యమకారులతో కలసి గోడ పత్రికను అవిస్కరించిన తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి

(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 09:): మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు దూసకంటి రవి,మునవాత్ ఠాకూర్,ఊరెడి ప్రకాశ్ ముదిరాజ్,కే గొవర్దన్ చారీ,సలెకుల శ్రీశైలం యాదావ్,మాడ్గుల సాయిరాం,తడకల పరమేశ్,ఉండల్ల బాబురావుతో కలసి కప్పాటి పాండురంగా రెడ్డి గోడ పత్రికను ఆవిస్కరించారు. ఈ సందర్బంగా కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి, అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని సగర్వంగా చాటిచెప్పేందుకు తెలంగాణ ఉద్యమ సంఘాలతో కలసి తెలంగాణ జాగృతి సన్నద్ధమైంది. ఈ నెల 12వ తేదీ (గురువారం) ఉదయం 10 గంటలకు హైదరాబాద్, బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండపంలో “ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ”ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లువెల్లడించారు.?ఈ సందర్భంగా ఆయన ఉద్యమకారుల గొప్పతనాన్ని మరియు సభ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు.




### ”ఉద్యమకారుడే తెలంగాణకు అసలైన అస్థిత్వం”

”తెలంగాణ గడ్డపై నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వెనుక వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, అమరవీరుల బలిదానాలు ఉన్నాయి. లాఠీ దెబ్బలకు వెరవక, జైలు శిక్షలకు భయపడక, ప్రాణాలకు తెగించి స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ప్రతి ఒక్కరూ ఈ మట్టి బిడ్డలే. ఆనాడు ఉద్యమంలో చూపిన అదే ధైర్యాన్ని, నేడు మన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడంలోనూ చూపాల్సిన సమయం ఆసన్నమైంది.” తెలంగాణ ఉద్యమకారులకు ప ఇచ్చిన హామీలను, ఉద్యమకారులకు జార్కాండ్ లాంటి రాష్ట్రలలో కల్పిస్తున్న రాయితీలను ఉద్యమ లక్ష్యాలు నెరవేరేలా ?ఐక్యత చాటడం తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి ఉద్యమకారులందరినీ ఒకే వేదికపైకి తెచ్చి, ఉద్యమకారుల అజేయమైన శక్తిని చాటిచెప్పడం.కోసం కల్వకుంట్ల కవితమ్మ కృషిచేస్తుంది అని అన్నారుమ ఉద్యమకారుల ప్రస్తుత పరిస్థితులు, వారి ఆవేదనపై చర్చించిన కవితమ్మ, భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మరియు ఉద్యమ స్ఫూర్తిని భావి తరాలకు అందించేలా సభ నిర్వహణ ఉంటుంది అని పాండురంగారెడ్డి అన్నారు. ఈ ఆత్మగౌరవ సభకు తెలంగాణ నలుమూలల నుంచి ఉద్యమకారులు, జాగృతి శ్రేణులు, మేధావులు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక సభ మాత్రమే కాదని, తెలంగాణ ఉద్యమ చరిత్రలో మరో కీలక ఘట్టమని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమ వివరాలు: కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జాగృతి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ అధ్యయన కమిటీ ప్రతినిధి.

# ఖేడ్ మున్సిపల్ పీఠం పైన గులాబీ జెండా ఎగరవేస్తాం

**(నేటి శుభోదయ):** ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి ఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో



# ఖేడ్ లో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం



భాగంగా సోమవారం ఖేడ్ మున్సిపాలిటీలో 11,14 వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి 11వ వార్డు అభ్యర్థిగా వర్న నగేష్ గారి కారు గుర్తుకు. 14వ వార్డు అభ్యర్థిగా అమ్రిన్ ముజామిల్ కారు గుర్తుకు. ఓట్లను వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... నారాయణఖేడ్ పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గల్లి గల్లికి సిసి రోడ్లను, ప్రతి ఇంటికి తాగడానికి నల్ల కలెక్షన్లు ఇచ్చి నీటిని అందించిన ఘనత మాకే దక్కుతుందని తెలిపారు. ఖేడ్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి, ఆక్సిజన్ పార్క్ ఏర్పాటు చేశామని తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ ఆధిక్య ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కేంద్రం తీసుకున్న చర్యలేంటి

## వెనుకబడిన జిల్లాల గుర్తింపు వివరాలను పార్లమెంట్‌లో కోరిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

## లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశంలో విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల గుర్తింపు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఆధిక్య ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో ఈ అంశాలను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. దీనికి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

### బాలికల కోసం ఈబీబీ ద్వారా అభివృద్ధి చర్యలు

జిల్లాల స్థాయిలో కాకుండా మహిళల గ్రామీణ అక్షరాస్యత జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎడ్యుకేషన్ బ్యాక్వర్డ్ బ్లాక్స్ (ఈబీబీ)లుగా గుర్తించి అక్కడ విద్యా అభివృద్ధి చర్యలు అమలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.బాలికల విద్యకు ప్రాధాన్యం ఇస్తూ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా( కేజీబీవీ )లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5,269 కేజీబీవీలు పనిచేస్తుండగా, వాటిలో 7.58 లక్షల మంది బాలికలు చదువుకుంటున్నారని తెలిపారు. ఇందులో గణనీయ సంఖ్యలో ఎస్సీ, ఎస్టి బాలికలు ఉన్నట్లు వెల్లడించారు.

### ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా ఇలా

అలాగే ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం, బ్లాక్ ల ద్వారా వెనుకబడిన ప్రాంతాల్లో విద్యతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి వివరించారు.

# కోప్పునూరు అంగన్‌వాడీకి లైలాన్ సాపల విరాళం

## పిల్లల పరిశుభ్రతే లక్ష్యంగా వార్డు మెంబర్ చొరవ



నేటి శుభోదయ వనపర్తి జిల్లా: చిన్నంబావి మండల కేంద్రంలోని కోప్పునూరు గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న రెండవ అంగన్‌వాడీ సెంటర్‌కు ఫస్ట్ వార్డు నెంబర్ తగరం శ్రీనివాసులు గౌస్ లైలాన్ కంపెనీకి చెందిన రెండు నాణ్యమైన సాపలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు గ్రామ అభివృద్ధికి పునాదులంటూ, చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు. చిన్నచిన్న సహకారాలతో కూడా పెద్ద మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్ ఖాజాబాను ప్రైమరీ స్కూల్ టీచర్ మధు మాట్లాడుతూ, ఈ సాపలు పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, కేంద్ర పరిశుభ్రత మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ఈ సహకారానికి వార్డు మెంబర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామ సర్పంచ్ భవిత, గ్రామంలో ప్రజల నివాసాలకు దగ్గరలో ప్రజలకు హాని కలిగించే విధంగా బాయిలర్ రైస్ మిల్లులను ఏర్పాటు చేస్తున్నారని, దీనిని నిలిపి వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన వి. శంకర్ నకిలి, కల్తీ కలుపు మందు వల్ల పంట నష్టం వచ్చిందని, కల్తి కలుపు మందు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఖమ్మం అర్బన్ మండలం 14వ డివిజన్ కు చెందిన మహ్మద్ మహబూబ్ అలీ వెలుగు మట్ల రెవెన్యూ సర్వే నెంబర్ 95 లో అక్రమంగా ఆక్రమించిన భూమి, దానికి సంబంధించి పొందిన ఫేక్ పట్టా పాస్ పుస్తకంపై దర్యాప్తు చేసి రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం శ్రీరామ్ నగర్ కు చెందిన కే. చక్రపాణి తనకు 2016 నుంచి 2019 వరకు దివ్యాంగుల పెన్షన్ వచ్చిందని, తనకు ఆగిపోయిన దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసమానత ప్రతిభకు!.. ప్రశంసాపత్రం!..

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!.



వి.ఆర్.పురం,ఫిబ్రవరి9(నేటిశుభోదయంప్రతినిధి)అద్భుతప్రతిభ,అసమానత పనితీరుపనికి, పంచాయతీ రాజ్ కమిషనర్,నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో హౌస్ టాక్స్ లో ఉత్తమ పనితీరు కనబరిచిన జాబితాలో!మన ఎం.పి.డి.వో!ఇమ్మానియల్,కి మనపంచాయతీరాజ్ "అండ్" రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ చేతుల మీదగా ప్రశంసాపత్రం అందజేయడం జరిగిందని,ఆ సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశంమండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,నియోజకవర్గ బి.సి,సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దార్థ,(సిద్దు)టి.డి.పి,పార్టీ సభ్యులు,ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ!నిబద్ధతతో అద్భుతమైన పెర్ఫార్మన్స్ చేసినందుకు ప్రశంసా పత్రం ఇవ్వడం మండలానికి గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిబ్బంది, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొనిశుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపల్ ఎన్నికలకు 11 వందల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు..

## ఎన్నికల విధులలో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలి..

## స్వేచ్ఛా ఓటు హక్కును వినియోగించుకొనేలా ప్రశాంత వాతావరణాన్ని కల్పించండి..

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే కఠినంగా వ్యవహరించండి..

## మున్సిపల్ ఎన్నికల విధులకు వెళుతున్న సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన అదనపు ఎస్పీ రఘునందనరావ్..



సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 9 నేటి శుభోదయ ప్రతినిధి: జిల్లా



పోలీసు కార్యాలయంలో రూట్ మొబైలు అధికారులు, ఎన్నికల విధులకు వెళుతున్న సిబ్బందికి నిర్వహించిన బ్రీఫింగ్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ మాట్లాడుతూ.. తేది:11.02.2026 న జరగనున్న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని అన్నారు. ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం చూపరాదని, క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను భాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి అత్యంత ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని అదనపు ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు వివిధ శాఖలకు చెందిన అధికారులతో పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్, ప్రవీణ్ రెడ్డి, సదా నాగరాజు, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ అధికారులు, ఎన్నికల విధులకు వెళుతున్న అధికారులు, సివిల్, ఆర్మ్డ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోలవరంప్రాజెక్టుతో కనుమరుగౌతున్న!.. సిరులున్నమాపల్లె!మాఊరు!..

## మాపల్లెసిరిసంపదల కొలువు!.. అనురాగాలనెలవు!..




వి.ఆర్.పురం,ఫిబ్రవరి9(నేటి శుభోదయ ప్రతినిధి)పోలవరం ప్రాజెక్టుతో!కనుమరుగౌతున్న మాపల్లె,మాఊరు, సిరిసంపదలకొలువు, ప్రేమానురాగాలనెలవు!మిద్దె"మీద"మిద్దె పొడవాటిరోడ్లు, ఊరికి







దగ్గరలో పచ్చనిపంటపొలాలు,ప్రతీ గడపలో పాడిపశువులు, ఇంటిల్లిపాధికి ప్రతీ రోజు వ్యవసాయపనులు, ప్రభుత్వం కల్పించిన ఉపాధిహామీ పనులు,ఊరికిదగ్గరలో పాఠశాలలు,అల్లంతధూరంలో ఆశ్రమ పాఠశాలలు,అవసరానికి సహాయ సహకారాలు అందించే స్వచ్ఛంద సంస్థ,ఊరినడిబొడ్డున ప్రభుత్వం వైద్యశాల, వారానికి ఒకసారి అన్నీసరుకులు లభించే వారాంతపుసంత.ఇంటిముందుకే కూరకాయలు, ఆకుకూరలు. చుట్టపక్కలజిల్లాలనుండి టూరిస్టులు, చుట్టూరెండు జీవనదులు,(శబరి,గోదావరి,) అద్భుతమైన విహారయాత్రకోసం పాపికొండలు,యువతకుఉపాధి అవకాశాలు, పచ్చనిపంటపొలాలు సారవంతమైన భూములు,రైతులకు సిరులు కురిపించేపంటలు,

### ఇవన్నీఎందుకు చెప్పుతున్నానో తెలుసా!..

పోలవరంప్రాజెక్టులో సర్వం కోల్పోతున్నపరిస్థితి.ప్రభుత్వం నిర్వాసితులపట్ల మీనమేషాలు లెక్కిస్తున్న వైనం!ఇంతత్యాగం చేసినా అర్హుహాతను బట్టికనీసం ఉద్యోగఅవకాశాలుకల్పించే!ఆలోచనచేయని ప్రభుత్వం?పోలవరం ప్రాజెక్టు మొదలుపెట్టిన దగ్గరనుండిప్రభుత్వాలు మారుతూనే ఉన్నాయి.నిర్వాసితుల జీవితాలు కష్టాల్లోపడుతూనే ఉన్నాయి.కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, నిర్వాసితులను అన్నీవిధాలుగా ఆదుకోవాలని,2022 సంవత్సరంలో వచ్చినకష్టాలు మళ్లీపునరావృతం కాకుండాచూడాలని,త్యాగంచేసిన ప్రతీ నిర్వాసితుడికి న్యాయం చేయాలనిమండలప్రజలు కోరుతున్నారు.

# ప్రారంభ దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే మెరుగైన జీవనం పొందవచ్చు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రారంభ దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే చికిత్స విజయవంతంగా పూర్తి చేసుకొని మెరుగైన జీవనం పొందవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్,



కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువికెన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించడం చాలా కీలకమని, ప్రాథమిక దశ దాటితే ఆరోగ్య పరిస్థితి విషమం అవుతుందని అన్నారు. కలెక్టరేట్ లో 30 సంవత్సరాలకు పైగా వయస్సు ఉన్న ప్రభుత్వ మహిళ అధికారులు, ఉద్యోగులకు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేసేందుకు క్యాంప్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారికి కలెక్టర్ సూచించారు. క్యాన్సర్ లేటుగా గుర్తించి చికిత్స పొంది మనం బ్రతికినప్పటికీ మన లైఫ్ స్టైల్ లో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని కలెక్టర్ తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ యంత్రాలను అందించిన యువికెన్ ఫౌండేషన్ కు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ యంత్రం ద్వారా ఆరోగ్య మహిళ శిబిరాలలో మహిళలను స్క్రీన్ చేసి అనుమానితులుగా ఉన్న వారికి అవసరమైన నిర్ధారణ పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ వ్యాధిని గుర్తించిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. యువికెన్ ఫౌండేషన్ రీజినల్ మేనేజర్ డాక్టర్ షహనాజ్ భాను మాట్లాడుతూ స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ లో భాగంగా గత ఒకటిన్నర సంవత్సరాలుగా దేశంలోని వివిధ ప్రాంతాలలో యువికెన్ ఫౌండేషన్ తరపున కేన్సర్ పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలోని 4 పి.హెచ్.సి. ల పరిధిలో 14 వేల మంది మహిళలకు స్క్రీన్ చేసి 200 మంది అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు చేస్తే ఇద్దరికీ బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ జరిగిందని అన్నారు. బ్రెస్ట్ కేన్సర్ ను చెక్ చేసే యంత్రాన్ని నేడు జిల్లా యంత్రాంగానికి అప్పగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. రామారావు, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ. డా. చందునాయక్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రం లోఅంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణము

## స్వామి అమ్మవార్లకుపట్టు వస్త్రాలు సమర్పించిన జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు

## శివనామస్మరణతో మారుమోగిన ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రం



కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 9 నేటి శుభోదయ: జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఈనెల 7 ,8 ,9 తేదీలలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా 9వ తేదీ ఆఖరి రోజు సోమవారం శ్రీశైలం భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి దివ్య కళ్యాణం, శ్రీశైలం మల్లికార్జున స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీశైలం నుండి తీసుకొచ్చిన ఉత్సవ విగ్రహాలకు అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.శివనామస్మరణతో మారుమోగిన ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రం ఆ పరమశివుడి ప్రతిరూపం శివలింగానికి పూలతో అభిషేకం,పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాలు శ్రీశైలం మల్లికార్జున స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో జరపగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ శివ కేశవుల క్షేత్రం లో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి, సత్య దేవుడిని కల్యాణాలు నిర్వహించుకుని ఆఖరి రోజు సోమవారం శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి దివ్య కళ్యాణం నిర్వహించుకుంటున్నామని ఆ స్వామివారి కృప కటాక్షాలు మనందరి పైన ఉండాలని ఈ మహత్కార్యాన్ని తలపెట్టడం జరిగిందని నా జీవితాశయం కోటి లింగేశ్వరుని ప్రతిష్ఠంత్రమేనని అన్నారు. వేలాదిగా హాజరైన భక్తులందరికీ శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి ప్రసాదం పాకెట్స్ పంపిణీ చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కుటమి నాయకులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలుకు చివరి తేది ఫిబ్రవరి 20

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## గడువులోగా సీసీఐకి పత్తి తీసుకొని రావాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రస్తుత పంట సంవత్సరం 2025-26 లో కనీస మద్దతు ధర క్రింద పత్తి కొనుగోలుకు ఫిబ్రవరి 20 చివరి తేదీగా సిసిఐచే నిర్ణయించినట్లు, పత్తి రైతులలో ఇంకా ఎవరైనా సిసిఐకి మద్దతు ధరపై పత్తి అమ్ముకొనుటకు ఉంచినట్లయితే ఫిబ్రవరి 20లోగా తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తిని విక్రయించడానికి కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ ను బుక్ చేసుకోవాలని, ఫిబ్రవరి 21 నుండి సిసిఐ వారు కొనుగోళ్ళు నిలిపి వేయనున్నందున, రైతులు తమ పత్తిని ఫిబ్రవరి 20 లోగా విక్రయించుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా 'తగరంపూడి గణపతి'..

## రాజానగరం నియోజకవర్గం బిజెపి శ్రేణులు హర్షం.



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సభ్యులుగా సీనియర్ నాయకులు తగరంపూడి గణపతి నియామకమయ్యారు. గత 30 సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారు. వివిధ విభాగాలలో చురుగ్గా పనిచేస్తూ పనిచేస్తూ అందరి అభినందనలు అందుకున్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన తగరంపూడి గణపతిని జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల ఆ పార్టీలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల పైన జిల్లా కార్యవర్గ సభ్యులు గణపతి పార్టీ సీనియర్ నాయకులకు అధిష్టానానికి, రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందరేశ్వరి, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు సోమ వీర్రాజు తదితరులకు తన కృతజ్ఞతలు తెలిపారు. కాగా బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రాజానగరం నియోజకవర్గ బిజెపి మాజీ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, సీనియర్ నాయకులు ఏ.పి.ఆర్. చౌదరి, మోధి సత్తిబాబు. కోరుకొండ మండల బిజెపి అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్, బిజెపి జిల్లా కార్యదర్శి మద్దిపాటి రజిని, బిజెపి నాయకులు తనకాల శ్రీనివాసు నాయుడు, పెనకటి రాంబాబు, తదితరులు గణపతిని అభినందించిన వారిలో ఉన్నారు.



# 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి

## జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష

మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి -09, నేటి శుభోదయ: ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11 సాయంత్రం 5 గంటలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగుస్తుందని, ఫిబ్రవరి 9 సాయంత్రం ఐదు గంటల నుంచి సైలెంట్ పీరియడ్ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సైలెన్స్ పీరియడ్ అమలు అవుతుందన్నారు. సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలు లేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజీ లు పంపడం నిషేధించామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆర్థిక అంశాలలో అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### సైబర్ మోసాల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలి

### ఆర్థిక అక్షరాస్యతపై రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆర్థిక అంశాలలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆర్థిక అక్షరాస్యతపై రూపొందించిన గోడ పత్రికలను అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఆన్ లైన్ లో జరుగుతున్న మోసాల గురించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం మనం అధికంగా ఫోన్ ద్వారా లావాదేవీలు చేస్తున్నామని, సైబర్ నేరగాళ్ళు మన ఫోన్ నుంచి సమాచారం సేకరించి బ్యాంకులో ఉన్న డబ్బును దోచే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రముఖ వైద్యులు, వ్యాపార వేత్తలు కూడా సైబర్ మోసాలకు గురయ్యారని అన్నారు. మన ఫోన్ పాస్ వర్డ్ 6 నెలలకు ఒకసారి మారుస్తూ ఉండాలని, ముఖ్యమైన ఖాతాలకు తప్పనిసరిగా 2 ఫ్యాక్టర్ అతెంటికేషన్ పెట్టాలని, కె.వై.సి. వివరాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్.ఎం.ఎస్. లో వచ్చే ఫ్రాడ్ లింకులను మనం క్లిక్ చేయవద్దని, ఫోన్ కాల్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ.టి.పి, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు ఎవరికి ఇవ్వవద్దని అన్నారు. వాట్సాప్ ద్వారా కలెక్టర్, ఉన్నతాధికారుల పేర్ల మీద మెసెజ్ చేస్తూ డబ్బులు అడుగుతూ మోసం చేస్తున్నారని, మనం ఒకరికి డబ్బులు పంపే ముందు ఒకటికి రెండుసార్లు ధృవీకరించుకోవాలని అన్నారు. ఫోన్ లో అడ్డమైన యాప్ లను డౌన్ లోడ్ చేయవద్దని, యాప్ లకు అనుమతులు ఇచ్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మన కుటుంబానికి ఎటువంటి భీమా తీసుకోవాలి, మనం పెట్టుబడులు పెట్టే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి అంశాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. మన ఇంటిలో ఉన్న వృద్ధులను కూడా సైబర్ నేరాల పట్ల జాగృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, ఎల్డిఎం ఏ. రవిప్రసాద్, టిజిబి రీజనల్ మేనేజర్ ఏ. ప్రసన్న కుమార్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్రీ రామ్ బరన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి, చెన్నకేశవ స్వామి తిరుణాలను ఘనంగా జరుపుకుందాం

## ఆక్రమణలు మీరంతకు మీరే తొలగించుకోండి, లేకపోతే నేను తొలగిస్తా

## తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి




యాడికి ఫిబ్రవరి 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సోమవారం యాడికి పట్టణంలో పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా మెయిన్ బజార్లో గల భోగ లింగేశ్వర స్వామి దేవస్థానం నందు కొన్ని సంవత్సరాల నుండి ఆక్రమణదారులు, ఆక్రమించుకున్న వాటిని తొలగించే పనులను పరిశీలించారు. చెన్నకేశవ స్వామి గుడికి 1200 ఎకరాలు దాతలు సమకూర్చిన తిరుణాల సమయంలో అందరిని అడుక్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా జెసి ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. కచ్చితంగా కబ్జాకు గురైన భూములను తిరిగి స్వామివారి ఆధీనంలోకి తెస్తామని, అలాగే ఆలయ భూములలో అక్రమ కట్టడాలు కట్టిన వారు స్వతంత్రంగా తొలగించుకోవాల్సి ఉంటుందని లేకపోతే నేనే కూలగొడతానని ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. అనంతరం మెయిన్ బజార్లో కొలువై ఉన్న పార్వతి సమేత బోగలింగేశ్వర స్వామి దేవస్థానం నందు శివరాత్రి పండుగను పురస్కరించుకొని ప్రతి ఏడూ జరిగే కళ్యాణానికంటే ఈ సంవత్సరం జరిగే కళ్యాణం అంగరంగ వైభవంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి ఆదేశించడంతో స్థానిక ఆలయ పూజారిని కలిసి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కలసి వివరాలు తీసుకున్నారు.



# ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను వేధింపులు గురి వారిపై కేసు నమోదు చేయాలి

## పులి ప్రసాద్




కాకినాడ జిల్లా,జగ్గంపేట, ఫిబ్రవరి 9 నేటి శుభోదయ: పోస్టల్ డిపార్ట్మెంట్లో మెయిల్ ఓవర్సీర్ ఎ స్వామి ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను కావాలనే వేధిస్తూ తప్పుడు అభియోగాల్లో ఇరికించి సస్పెండ్ చేయిస్తున్నాడని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్ పోస్టల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ నవీన్ కుమార్ కి వినతిపత్రం అందించారు అనంతరం పులి ప్రసాద్ మాట్లాడుతూ. ఎ స్వామి అనే అతను పెద్దాపురం డివిజన్ లో మెయిల్ ఓవర్సీర్ గా పనిచేస్తూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను అనేక విధాలుగా వివక్షత ఇబ్బందులు గురి చేస్తున్నాడు అతనిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని కోరినారు ఆ అధికారి భార్య కూడా అదే సబ్ డివిజన్లో బి పి ఎం గా విధులు నిర్వహిస్తూ ప్రతిరోజూ ఫేషియల్ అటెండెన్స్ సరిగా నమోదు చేయకుండా తరచూ గైర్హాజరవుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. మర్రిపాలెం బ్రాంచ్ పోస్టాఫీస్ బి పి ఎం చీడిపాలెం బ్రాంచ్ ఆఫీస్ పనిని కూడా నిర్వహిస్తూ, రెండు బ్రాంచ్లలో లావాదేవీలు లేకపోయినా జీతాలు చూపించి, ఆ బి పి ఎం మరియు మెయిల్ ఓవర్సీర్ కలిసి జీతాన్ని పంచుకుంటున్నారని ఆరోపించారు. అలాగే కె. యెర్రగొండ బి పి ఎం పి.వి. కర్రా బ్రాంచ్ ఆఫీస్ పనిని నిర్వహిస్తూ అక్కడ కూడా లావాదేవీలు లేకపోయినా జీతాలు తీసుకుని బి పి ఎం మరియు మెయిల్ ఓవర్సీర్ కలిసి పంచుకుంటున్నారని తెలిపారు. ఇదే క్రమంలో మెయిల్ ఓవర్సీర్కు సన్నిహితుడైన టి. చిన్న నాగేశ్వరరావును నిబంధనలకు విరుద్ధంగా పెయిడ్ సబ్స్టిట్యూట్గా నియమించి, సామర్లకోట మరియు పెద్దాపురం సబ్ డివిజన్లలో అతను అక్రమంగా పనిచేసినట్లు తెలిపారు. మూడేళ్ల విధుల కాలం పూర్తయినా కూడా నిబంధనల ప్రకారం బదిలీ కాకుండా అదే పెద్దాపురం సబ్ డివిజన్లో కొనసాగుతూ అధికారులపై ప్రభావం చూపి తనకు అనుకూలంగా వ్యవహరించుకుంటున్నారని ఆరోపించారు. ఇదే విధంగా అకస్మాత్తు తనిఖీలను అడ్డుకోవడం, అక్రమ నియామకాలు కొనసాగించడం వంటి అంశాలన్నీ శాఖా నియమాలకు విరుద్ధమని తెలిపారు. ఈ అన్ని అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని పులి ప్రసాద్ డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులకు నివేశన స్థలాలు ఇవ్వండి

### వేతనాలు లేని సేవకులు

### సమస్యల పరిష్కారం, సమాజాభివృద్ధి లక్ష్యంగా వృత్తి నిర్వహణ

### ఫోర్త్ ఎస్టేట్ ను రక్షించండి

### ప్రత్యేక విభాగంలో ఇల్లు నిర్మించి ఇవ్వండి

### కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించండి

### ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ అలీ అబ్బాస్, నీలా వన వేంకటేశ్వర్లు (వేంకట్)



**(నేటి శుభోదయ):** నూజివీడు నియోజకవర్గ పరిధిలో జర్నలిస్టులుగా విధులు నిర్వర్తిస్తున్న వారికి తక్షణమే నివేశనా స్థలాలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నూజివీడు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ అలీ అబ్బాస్, నీలా వన వేంకటేశ్వర్లు (వేంకట్)లు కోరారు. ఈ మేరకు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందుకున్న సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని, త్వరలోనే జర్నలిస్టుల సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నూజివీడు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ అలీ అబ్బాస్, నీలా వన వేంకటేశ్వర్లు (వేంకట్)లు మాట్లాడుతూ ఎలాంటి ప్రయోజనము ఆశించకుండా వేతనాలు లేని నిజమైన సామాజికవేత్తలుగా జర్నలిస్టులు సమాజంలో కొనసాగుతున్నట్లు చెప్పారు. గత వైభవంగా చెప్పుకునే కొన్ని వార్తా సంస్థలు వేతనాలు అందించిన మాట వాస్తవమని, నేడు అలాంటి పరిస్థితులు లేవని స్పష్టం చేశారు. ఇది ఒక సామాజిక స్పృహతో కొనసాగే బాధ్యతగా ముందుకు తీసుకు వెళుతున్నట్లు చెప్పారు. నూజివీడు రెవిన్యూ డివిజన్ పరిధిలో జర్నలిస్టులుగా విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనల మేరకు స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత కార్పోరేట్ వైద్య సేవలు, జర్నలిస్టు కుటుంబ సభ్యులకు ఉచిత కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్నారు. జర్నలిస్టులపై జరిగే దాడులు, విధి నిర్వహణలో ఉండగా జర్నలిస్టులపై పరుష పదజాలాన్ని వినియోగించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం జర్నలిస్టుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించిన, జర్నలిస్టులను దూషించిన, జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన అలాంటి వ్యక్తులను, సంస్థలను కఠినంగా శిక్షించడంతోపాటు 50 లక్షల రూపాయలు జరిమానా విధించి, ఆ నగదును బాధితులైన జర్నలిస్టులకు పంపిణీ చేయాలని కోరారు. పాలకులు ఎన్నో వర్గాలకు ఎన్నో విధాలుగా ఆర్థికచేయుత అందిస్తున్నారని, ప్రత్యేక కేటగిరీగా గుర్తించి పాత్రికేయులకు నెలవారి గౌరవ వేతనాలను అందించాలని కోరారు. సామాన్యుని ఆయుధంగా పత్రికలు, మీడియా పనిచేస్తుందని, అలాంటి పత్రిక రంగాన్ని, పాత్రికేయులను నిర్లక్ష్యం చేస్తే సమాజం ముందడుగు వేయదన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడి పత్రికా రంగానికి, పాత్రికేయులకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అండగా నిలిచి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతినిధులు స్థానిక పాత్రికేయులు అలెన్, తిరివీధి కృష్ణ, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మార్చి 31 కల్లా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోండి



యాడికి ఫిబ్రవరి 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : హౌసింగ్ గుంతకల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. వాసుదేవా రెడ్డి సోమవారం యాడికిలో పర్యటించారు.యాడికి మండలం హౌసింగ్ ఆఫీస్ ను మరియు హౌసింగ్ లేఔట్స్ ని వెరిఫికేషన్ చేయడం జరిగింది. ప్రభుత్వశీ నిర్దేశించిన ఉగాది టార్గెట్స్ ని కంప్లీట్ చేయాలని మరియు బేస్మెంట్ స్థాయిలో నిలిచిపోయిన ఇళ్లని 31 మార్చ్ 2026 లోపల కంప్లీట్ చేయాలని అదేశించడం జరిగింది. డివిజన్ హెడ్ వెంట అసిస్టెంట్ ఇంజనీర్ హౌసింగ్ లోకేష్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫి పాల్గొనడం జరిగింది...



# అవినీతి రహిత కార్పొరేషనే లక్ష్యం

## - ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 09 నేటి శుభోదయ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ను అవినీతిరహితంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన బాధ్యత అని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.ఈనెల 11న జరిగే ఎన్నికల్లో 60 డివిజన్లలో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.బీఆర్ఎస్ పాలనలో అక్రమాలు జరిగాయని,కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.

# 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా

### చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త

### కారుకూతలు కూస్తే బొక్కలోకి పంపడం ఖాయం

### ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సభలో మంత్రి పొంగులేటి 'స్ట్రాంగ్ వార్నింగ్'

ఖమ్మం, ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: "రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా, ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త, తింగరి వేషాలు వేస్తే ఊరుకోం, చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

#### దందాలకు కాలం చెల్లింది

ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.

#### అధికారం లేని మీరు అభివృద్ధి ఎలా చేస్తారు?

రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం



ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు.

#### ఏప్రిల్లో 'ఇందిరమ్మ' ఇళ్లు

వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఖమ్మం జిల్లాలో ఉన్న పదవీ విరమణ ఉద్యోగులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.



సోమవారం ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆత్మీయ అభినందన సభకు జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు టి వేణు, కే గురుప్రసాద్, సి హెచ్ రమణ, ఆయుష్ ప్రకాష్, ఎం బాబు, జే జయపాల్, వై బాబురావు, కోలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ ఉద్యోగులకు నిత్యం అందుబాటులో ఉంటాం అని తెలిపారు. వారి సమస్యలు అన్ని త్వరలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

## 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి

జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఫిబ్రవరి -09, ఇంద్రప్రభ తెలుగు దినపత్రిక : ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11 సాయంత్రం 5 గంటలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగుస్తుందని, ఫిబ్రవరి 9 సాయంత్రం ఐదు గంటల నుంచి సైలెంట్ పీరియడ్ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సైలెన్స్ పీరియడ్ అమలు అవుతుందన్నారు. సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలు లేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజీ లు పంపడం నిషేధించామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామానికే ఆదర్శంగా అన్నదమ్ములు కొర్వి శ్రీకాంత్, కొర్వి శివకుమార్





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 09:) : పెత్తుల్ల గ్రామానికి చెందిన కొర్వి సుశీల శ్రీరాములు కుమారులు శ్రీకాంత్ మరియు శివకుమార్ గ్రామాన్ని కి ఆదర్శంగా నిలిచారు పెద్ద కుమారుడు అయినా శ్రీకాంత్ 20 20 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించాడు తన తమ్ముడు కూడా కష్టపడి చదివి 2025లో ఎస్ఎస్సి జిడి బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించాడు ఇంట్లో ఇద్దరు ఉద్యోగాలు సాధించినందుకు వాళ్ళ కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు యువకులు అన్నదమ్ములకు అభినందనలు తెలియజేశారు

## హృదయాన్ని కదిలించే!...



వి.ఆర్.పురం,ఫిబ్రవరి9(నేటి శుభోదయ ప్రతినిధి) హృదయాన్నికదిలించే ఈఫొటో,కల్మషంలేని గిరిజన మహిళ ఔన్నత్యాన్నిచూపుతోంది.వడిలో చిన్నపాప, నెత్తినబుట్ట, ఆవెనుకనే అర్ధనగ్నంగా"బాబు"ఏజెన్సీలో ఇలాంటి సంఘట నలు ఎన్నో చిట్టడివిలో"చిన్న పిల్లలతో" ఆగిరిజనమహిళ పడేకష్టం కన్నీళ్లు తెప్పిస్తుంది.కనీసం కాలికి చెప్పులు కూడా లేనిపరిస్థితి.ప్రభుత్వాలు,అధికారులు,ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు ఆఫీసర్ గిరిజనగ్రామాల్లో దృష్టిపెట్టాలని,మౌలిక సదుపాయాల ఏర్పాటులో పథకాలు గిరిజనులకు చేరాలని, గిరిజన మహిళల అభ్యున్నతి కోసం కొత్త కొత్త ప్రణాళికలు సిద్ధం చేయాలని, నట్టడివిలో "ఇప్పపూల" కోసం ఎర్రనిఎండనిసైతం లెక్కచేయకుండా! కుటుంబం కోసం పిల్లల కోసం ఆ గిరిజన మహిళ పడే తాపత్రయం ఓ అద్భుతం!..

## వికారాబాద్ కి కాంగ్రెస్ చేసింది ఏమీలేదు. -మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 09 ఫిబ్రవరి : మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గుడుపల్లి (7వ వార్డు), మద్గుల్ చిట్టెంపల్లి (8వ వార్డు), ఎన్నెపల్లి (3వ వార్డు)ల్లో వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వికారాబాద్ పట్టణానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే కాంగ్రెస్ నాయకులు, గతంలో ప్రజల సమస్యలపై ఎప్పుడైనా స్పందించారా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాకుండా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే బీఆర్ఎస్ నాయకులను ఎన్నుకోవాలని కోరారు. బీజేపీకి వేసే ఓటు పరోక్షంగా కాంగ్రెస్‌కు ఉపయోగపడుతుందని, ప్రజలు ఈ విషయం గుర్తుంచుకోవాలన్నారు. కేసీఆర్ పాలనలోనే వికారాబాద్ జిల్లా ఏర్పడిందని, జిల్లా ఏర్పాటుతో ప్రజలకు ఎన్నో సౌకర్యాలు అందాయని గుర్తు చేశారు. ప్రస్తుతం వికారాబాద్ జిల్లాను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ మోసాలతో నష్టపోయిన ప్రజలు మళ్లీ కేసీఆర్‌ను కోరుకుంటున్నారని, రాష్ట్రంలో కేసీఆర్ తిరిగి రావాలంటే ఈ ఎన్నికల నుంచే మార్పుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలని కోరారు.



# వార్డు అభివృద్ధికి 24 గంటలు శ్రమిస్తా

**వార్డు అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం**

**కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి**

**బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్**

**ఇంటింటి ప్రచారంలో వెల్లువెత్తిన ప్రజల మద్దతు**



గజ్వేల్, గజ్వేల్ నియోజకవర్గం 09 ఫిబ్రవరి 2026 : నేటి శు భోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 4వ వార్డులో బిజెపి బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ చేపట్టిన ఇంటింటి ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. సోమవారం రోజు వార్డులోని పలు కాలనీల్లో పర్యటించిన ఆయనకు మహిళలు, వృద్ధులు, యువత ఘనస్వాగతం పలికారు. రొట్టెల శ్రీనివాస్‌కు రోజురోజుకు ప్రజా మద్దతు పెరుగుతుండటంతో వార్డులో బిజెపి శ్రేణులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ



సందర్భంగా రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డు సమస్యల పరిష్కారం కోసం తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పాటు మున్సిపాలిటీ నిధులను తీసుకువచ్చి వార్డును అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వార్డులో మురికి కాలువలు, సీసీ రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వార్డులో వైకుంఠధామం లేకపోవడంతో ప్రజలు అంతిమ సంస్కారాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాను గెలిచిన వెంటనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని పేర్కొన్నారు. వార్డులోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వృద్ధాప్య పింఛన్లు రాని వారికి వెంటనే వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించే బాధ్యత నాది అన్నారు. రేషన్ కార్డులు లేని పేదలకు కొత్త కార్డులు వచ్చేలా పోరాడుతామన్నారు. వార్డు సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేసే తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ఎల్లేష్, ప్రసాద్, దేవేందర్, కృష్ణ, వెంకటయ్య, మల్లేశం, మధు, కార్తీక్, బాబు, వినయ్, దాసు, చిన్న రాజలింగం, రవి, రాజు, కుమార్, భాగ్యమ్మ, మంగ, వజ్రమ్మ, లక్ష్మీ, కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎక్కడ ఉన్నా మీ వాడిని నా తొలి ప్రాధాన్యత సత్తుపల్లికే



ఖమ్మం, నేటి శుభోదయ ::: నేను ఎక్కడ ఉన్నా మీ వాడిని నా తొలి ప్రాధాన్యత సత్తుపల్లి కే అవకాశం ఉంటుంది అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 40 ఏళ్లుగా నన్ను ఆదరించి ఆశీర్వదిస్తున్న మిమ్మలను నా ఊపిరి ఉన్నంత వరకు మర్చిపోను అని తెలిపారు. సోమవారం సత్తుపల్లి కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. సత్తుపల్లి నియోజక వర్గానికి ఉమ్మడి రాష్ట్రంలో ఘన కీర్తి ఉంది అని చెప్పారు. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో సత్తుపల్లికి ప్రత్యేకమైన స్థానం ఉంది అని చెప్పారు. సత్తుపల్లికి ఒక స్పెషల్ బ్రాండ్ ఉంది అని చెప్పారు. సత్తుపల్లి ప్రజలకి తెలిసినంత ఎవరికి తెలియదు అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తొలకరి నాటికి గోదావరి జలాలు సత్తుపల్లి కొస్తాయి అని చెప్పారు. యాతాలకుంట టన్నెల్ పూర్తి చేసి బేతుపల్లి చెరువు ద్వారా వేంసూరు మండలానికి గోదావరి జలాలను పారిస్తా అని తెలిపారు. ఈ రహదారి జాతీయ రహదారి కాబోతోంది అని వివరించారు. సత్తుపల్లి మీదుగా అశ్వరావుపేట వరకు వెళ్లే రహదారి



జాతీయ రహదారి నాలుగు లైన్ల రహదారి కాబోతోంది అని తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ హైవే సత్తుపల్లి నియోజక వర్గంలో నుంచి వెళ తుంది అని తెలిపారు. రైతాంగం కోసం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతుంది అని చెప్పారు. త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రైతులకి అందుబాటులోకి తీసుకొస్తా అని తెలిపారు. నేనెక్కడున్నా ఏ నియోజకవర్గంలో నుంచి పోటీ చేసిన ఏ పదవిలో ఉన్న నా తొలి ప్రాధాన్యత సత్తుపల్లికే ఉంటుంది అని చెప్పారు. 40 సంవత్సరాలు దాటినా మీరు నా పైన ఇంత అభిమానం చూపిస్తున్నందుకు ఈ ఊపిరి ఉన్నంతవరకు మిమ్మల్ని మర్చిపోను అని తెలిపారు. 1983 ముందు సత్తుపల్లి నియోజకవర్గం ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉంది చూడండి అని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామం ప్రతి ప్రాంతం అభివృద్ధి చేసే అవకాశం నాకు దక్కింది అని తెలిపారు. జరిగిందంతా మీ కళ్ళముందే జరిగింది అని చెప్పారు. మీరు కోరుకున్న ప్రతీదీ చేసి పెట్టా ప్రభుత్వ పాలనలో ఆర్థిక విధ్వంసం వ్యవస్థల విధ్వంసం జరిగింది అని చెప్పారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది అయినప్పటికీ రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా ఆదర్శవంతమైన పాలన కొనసాగిస్తున్నారు అని తెలిపారు. ఈ ప్రభుత్వంలో కూడా నేను నాకు గోదావరి జలాలు కావాలి, రైల్వే లైన్లు కావాలి, జాతీయ రహదారులు కావాలి, విమానాశ్రయాలు కావాలని అడిగాను తప్ప నాకు ఇది కావాలని ఏనాడు ఎవరిని అడగలేదు అని తెలిపారు. ఆనాటి ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి రేవంత్ రెడ్డి వరకు ఏ ఒక్క ముఖ్యమంత్రి దగ్గర నాకు నా సొంతానికి ఈ పని కావాలని నేను అడగలేదు అని చెప్పారు. నేను మిమ్మల్ని నమ్ముకుని ఈ ప్రజల్ని నమ్ముకుని రాజకీయం చేస్తున్న అని చెప్పారు. అభివృద్ధిని నమ్మి రాజకీయం చేస్తున్న అని తెలిపారు. బుగ్గపాడు ఫుడ్ పార్క్ ని త్వరలోనే అత్యాధునిక వసతులతో పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తా అని తెలిపారు. 3,000 మంది కార్మికులకు అక్కడ ఉపాధి దొరుకుతుంది అని తెలిపారు. పూజ్యులు వెంగళరావు ఏదైతే సత్కార్యాలను అభివృద్ధిని చూపించారు. అంతకుమిన్నగా అభివృద్ధి చేసి చూపించారు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్థికపరమైన వెసులుబాటు లేకపోయినా ముఖ్యమంత్రి ని ఒప్పించి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చేందుకు కృషి చేస్తున్న అని చెప్పారు. బి ఆర్ ఎస్ నాయకులు ఇంకా బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నారు. ఇప్పటికి ప్రజలను మోసం చేసింది చాలదా అని తెలిపారు. వ్యవస్థను విధ్వంసం చేసి దుర్మార్గపు మాటలు మాట్లాడు తున్నారు సిగ్గు అనిపించడం లేదా అని తెలిపారు. గత 47 ఏళ్ల గా నా ప్రజా జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి మండలానికి ప్రతి గ్రామానికి ఏది కావాలంటే అది చేసాను అని తెలిపారు. సత్తుపల్లి 23 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందాలి అని తెలిపారు. 13 వేల కోట్లు సన్న బియ్యం పండించిన రైతులకు బోనస్ ఇస్తున్నాం ఇది చరిత్రలో



ఎక్కడా లేదు అని తెలిపారు. ఈరోజు ప్రతి ఒక్క కుటుంబం సన్న బియ్యంతో భోజనం చేస్తుంది అని చెప్పారు. ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. మీరు అడిగిన అడగకపోయినా సత్తుపల్లికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చి శభాష్ అనిపిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోరిక మేరకే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి

**నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తా**

**డబ్బు, అహంకారం కాదు...సేవే అసలైన బలం**

**బీ ఫారం విషయంలో న్యాయం జరగలేదు**

**ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి**

**కౌన్సిలర్ అభ్యర్థి ఈదుగాని జ్యోతి శివులు**



గజ్వేల్ నియోజకవర్గం 09 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: ప్రజల సేవే లక్ష్యంగా గత పదేళ్లుగా నిస్వార్థంగా పనిచేసనని 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఈదుగాని జ్యోతి శివులు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి ఈదుగాని జ్యోతి శివులు మాట్లాడుతూ ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే తనకు న్యాయం చేయాలని కోరారు. బుద్ధి తెలిసినప్పటి నుంచి కాంగ్రెస్ జెండానే మోస్తూ పార్టీ కోసం తన సొంత పార్టీలా బాధ్యతగా పనిచేశానని తెలిపారు. ఎన్నికలు వచ్చిన సమయంలో మాత్రం వార్డు నాది, వాడిది అంటూ గందరగోళం సృష్టించి, చివరకు బీ ఫారం విషయంలో ఏమి జరిగిందో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లోనూ ప్రజల కోరిక మేరకే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, వార్డు ప్రజల ఆశీర్వాదంతోనే ముందుకు సాగుతున్నానని ఆయన తెలిపారు. డబ్బు ఉందన్న అహంకారంతో



ప్రజల వద్దకు రాలేదని, ప్రజలే తన అసలైన బలమని స్పష్టం చేశారు. ప్రజల కోసం పనిచేశాం, ప్రజలే మా బలం అన్న నమ్మకంతోనే నేరుగా ప్రజల మధ్యకు వచ్చి స్వచ్ఛందంగా ఓట్లు అడుగుతున్నామని తెలిపారు. ఆధార్, రేషన్ కార్డు, పాస్‌బుక్ వంటి సమస్యలపై ప్రజలు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి వారి ఇళ్లకు వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి ప్రయత్నించామని చెప్పారు. అవసరమైతే సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగిన సందర్భాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రజల కోసం చేసిన సేవలే తనకు నిజమైన బలమని తెలిపారు. రిజర్వేషన్ అంశంలోనూ అనేక అనుమానాలు ఉన్నాయని, ఎస్సీ, బీసీ జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాల్సి ఉండగా అడ్డదారులు తొక్కినట్టు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రజలు సత్యాన్ని తెలుసుకుంటారని, చివరికి ధర్మమే గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎయిర్ కండిషనర్ గుర్తుకే ఓటు వేసి, 5వ వార్డులో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## సమాచారశాఖ డీప్యూటీ డైరెక్టర్ డ్రైవర్ పదవి విరమణ

### సత్కారించిన ఎ. పి. ఎం. పి. ఎ. కార్యవర్గ సభ్యులు



మచిలీపట్నం, ఫిబ్రవరి 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) విధులే పరామవధానంగా నిర్వర్తించిన మచిలీపట్నం సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం లో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర రావు పదవి విరమణ చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం ఘనంగా సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ లు కృష్ణ జిల్లా మీడియా ఆక్రిడిషన్ కమిటీ సభ్యులు మన్నే సోమేశ్వరరావు ,మత్తి శ్రీకాంత్, జీ. శ్యామ్ బాబు, రాజు, రామక్రిష్ణ, తదితరులు వెంకటేశ్వరరావు ను సత్కరించారు.శేషజీవితాన్ని సంతోషంగా ఆనందంగా గడపాలని కోరారు.

## నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తా

### ఆదరించి, ఆశీర్వదించండి..అభివృద్ధి చేస్తా

### కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి

### బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి లింగంపల్లి హరికుమార్

### ఇంటింటి ప్రచారంలో బిజెపి అభ్యర్థికి పెరుగుతున్న ప్రజల మద్దతు



గజ్వేల్ నియోజకవర్గం 09 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 9వ వార్డులో సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ ప్రచారం జోరుగా సాగింది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థి లింగంపల్లి హరికుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంపల్లి



హరికుమార్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పై ఈ సారి బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ (ఆర్ అండ్ ఆర్ కాలనీ) అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని విమర్శించారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే, 9వ వార్డులో ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వార్డులో సిసి రోడ్లను మెరుగుపరుస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో కేంద్ర, రాష్ట్ర నిధులు తీసుకొచ్చి వార్డు సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కావున ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల కృష్ణ చారి, చిరంజీవి, రవీందర్, వీరాచారి, వేణుమాధవ్, అంజమ్మ, హారిక, రమ, నాగమణి, హాసిని, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### మునిసిపల్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మునిసిపల్ ఎన్నికలపై సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, సాధారణ ఎన్నికల పరిశీలకులు



పవన్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో 5 మున్సిపాలిటీల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల పరిశీలకుల సమక్షంలో మూడవ ర్యాండమైజేషన్ పూర్తిచేసి పోలింగ్ బృందాలను ఫైనల్ చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, అక్కడ పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ అందించామని, కౌంటింగ్ హాల్స్ నందు అవసరమైన ఏర్పాట్లు కల్పించామని కలెక్టర్ తెలిపారు. 100 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విజయవంతంగా పూర్తి చేసామని, పోలింగ్ ముగిసిన వెంటనే సిబ్బందికి అవసరమైన టిఏ, డిఏ ల చెల్లింపులు జరిపేలా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మున్సిపాలిటీకి ఒక ఇంచార్జి అధికారి ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించా మన్నారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పటిష్టంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా చూడండి..



### షాద్ నగర్ జోన్ డీసీపీ శిరీష..

### ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు..

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 09 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని షాద్ నగర్ డీసీపీ శిరీష అన్నారు..సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మినీ స్టేడియం లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూట్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ హాల్ ను పరిశీలించారు...ఈ సందర్భంగా డీసీపీ శిరీష మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు పాటించాలని,ఎన్నికల సిబ్బంది తమ వాహనాలను ఐబీ గెస్ట్ హౌస్ వద్ద నిలపాలని, ఎన్నికలకు సంబంధించిన వాహనాలను మాత్రమే లోపలికి అనుమతించాలని తెలిపారు..కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎన్నికల సామాగ్రి తలుస్తామని తెలిపారు.

## అరవై ఏండ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏంటో ఆలోచించాలే

### బీఆర్ఎస్ హాయాంలో

### మంథనిరూపురేఖలు మార్చినం

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి-09 నేటి శుభోదయ: ఆరవై ఏండ్లలో మంథని పట్టణాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎమ్మెల్యేలు పాలించి చేసిన అభివృద్ధి ఏంటో ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా చివరిరోజున పట్టణంలోని



పలు వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడుతూ అరువై ఏండ్ల పాలనకు పదేళ్ల పాలనను బేరీజు వేసుకోవాలన్నారు. తాను ఎమ్మెల్యేగా తన భార్య మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఉన్న సమయంలో అభివృద్ధికి బాటలు వేసి మంథని పట్టణ రూపురేఖలు మార్చిన విషయం అందరికి తెలుసునన్నారు. ఓ వైపు పట్టణ అభివృద్ధి చేసుకుంటూనే మరోవైపు ప్రజలను కడుపులో పెట్టుకుని వారి కష్టాలు తీర్చామని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉన్నా ప్రజలకు కష్టాలు, కన్నీళ్లు తప్పలేదని, ప్రజలను హింసపెట్టి లూటీ చేశారన్నారు. రెండేళ్లుగా ఇక్కడ పెద్ద పదవిలో ఉంటున్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఏనాడు ఈ ప్రాంత అభివృద్ధి, మన పిల్లల భవిష్యత్ గురించి ఒక్కశాతం కూడా ఆలోచన చేయాలేదన్నారు. పరిశ్రమలు, ఇండస్ట్రీలు ఆయన చేతుల్లోనే ఉన్నా ఎవరికి ఉద్యోగాలు పెట్టించలేదని, ఇక్కడ వ్యాపారాలు పెంచేలా, కులవృత్తులను రక్షించేలా ఆలోచన చేయలేదన్నారు. కేవలం ఓట్లు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకోవచ్చనే దుద్దిళ్ల కుటుంబం ఉందన్నారు. ఎమ్మెల్యేకు నోట్ల మీద ఉన్న శ్రద్ధ పేద ప్రజల ఆకలి కష్టాల తీర్చడంలో లేదన్నారు. కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే మళ్లీ వసూళ్ల మొదలుపెడుతారని, ప్రజలను రక్షించకుండా భక్షిస్తారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలకు రక్షణగా ఉండేది కేవలం బీఆర్ఎస్ పార్టీనేననే విషయాన్ని గుర్తించాలన్నారు. తాము అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇక్కడ ఏ మీటింగ్ పెట్టాలన్నా వర్తక, కిరాణ, పెట్రోల్ పంపులు, రైస్ మిల్లులు, ఫెర్టిలైజర్ దుకాణాదారులను పిలిపించి చందాలు వసూలు చేసేవారని, కానీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అలాంటి వాటి నుంచి విముక్తి కల్పించామని అన్నారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మన పిల్లల భవిష్యత్ గురించి ఆలోచన చేయాలంటే కర్రుకాల్చి వాత పెట్టినట్లు మనం ఓట్లతోనే బుద్ది చెప్పాలని, మున్సిపల్ పరిధిలోని 13వార్డులోని బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఆనాడు కేసీఆర్ నాయకత్వంలో తాము అభివృద్ధితో పాటు ప్రజలకు సేవ చేశామని, ఈనాడు అధికారంలో లేకపోయినా ప్రజల్లోనే ఉంటూ ప్రజల కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి విషయంలో ఏనాడు రాజీ పడలేదని, ఆనాడు రేణుకా ఎల్లమ్మ దేవాలయ ఆలయ అభివృద్ధి నుంచి మొదలుకుని గౌడ సంఘంకు ప్రయోజనం చేకూర్చేలా పని చేశామన్నారు. తాము రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద



షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి సంఘానికి ఆదాయం సమకూర్చేలా ఆలోచన చేస్తే అక్కడ అడ్డుగా బస్టాండ్ నిర్మించారని అన్నారు. పదవుల కోసం పార్టీలు మారే నాయకులను దరి చేర్చుకోవద్దని, అలాంటి వారితో ఎప్పుడూ ప్రమాదమే ఉంటుందన్నారు. వాళ్ల మన ఆకలి కష్టాలు పట్టించుకోరని, కేవలం పదవులు ఉంటే చాలు అనుకుంటారని అలాంటి వారికి ఓటు వేస్తే వృధా అవుతుందన్నారు. పట్టణ ప్రజలు గొప్పగా ఆలోచన చేసి ప్రజాస్వామ్యం కల్పించిన గొప్ప ఆయుధమైన ఓట్లు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రత్యర్థులకు సవాల్ .. షంషేర్ శంకర్

### ఉప్పెనలా జనసంద్రం..

### ఉప్పొంగిన ఉత్సాహం..

### ప్రచారపు చివరి రోజున కాంగ్రెస్ భారీ ర్యాలీ..

### ర్యాలీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి..

### కాంగ్రెస్ జనాలతో.. మువ్వన్నెల జెండాతో నిండిన రహదారులు..

### విజయ సంకేతాన్ని ముందస్తుగా రుచి చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 09: ఆకాశం చిల్లు పడిందేమో అన్నట్లు.. భూమి తల్లి ఈ నిండేమో అనుకునేట్లు షాద్ నగర్ మున్సిపాలిటీ నలుమూలలా ఉన్న కాంగ్రెస్ దండులు కదిలి ముందుకు రావడంతో రహదారులు జన సంద్రమయ్యాయి.. చూపర్లను ఆశ్చర్యానికి గురిచేశాయి.. కాంగ్రెస్ బలాన్ని, పలగాన్ని చూపిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ముందుకు కదలగా వారి వెంట మువ్వన్నెల జెండాల రెపరెపలతో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు షాద్ నగర్ పట్టణంలో పురపాలిక ఎన్నికల ప్రచారపు చివరి రోజున కనిపించిన దృశ్యం ఇది.

### కాంగ్రెస్ జన ప్రభంజనం.. చివరి రోజున ర్యాలీ

కావడంతో మున్సిపాలిటీలోని అన్ని వార్డుల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు తరలి వచ్చారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మద్దతుగా జయ జయ నినాదాలు చేస్తూ రహదారిపై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఈ భారీ ర్యాలీలో కాంగ్రెస్ నేతల ఆటపాటలు, జెండాల రెపరెపలు, నినాదాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 28 వార్డులలో గత కొన్ని రోజులుగా తన వ్యూహరచనల ద్వారా పార్టీకి అనుకూలమైన పరిస్థితులు తీసుకువచ్చి విజయాన్ని ఖాయం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందుకు సంకేతంగా చివరి రోజున ఈ భారీ ర్యాలీ నిర్వహించి అందరి దృష్టిని తన వైపుకు తిప్పుకున్నారు. భారీ ఎత్తున హాజరైన జనం కూడా కాంగ్రెస్ కు జేజేలు కొట్టారు. అత్యంత విజయవంతంగా కార్యక్రమం పూర్తయింది. ఇది కాంగ్రెస్ సాధించబోయే ఘనవిజయానికి సూచనగా అనిపించింది.

### భయం లేదు మిత్రమా.. జయం మనదే..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

కాంగ్రెస్ అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం ఖాయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రచారంలో ఏవార్డుకు వెళ్లినా ప్రజల నుంచి విపరీతమైన స్పందన వచ్చిందని అన్నారు. గత రెండేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి చెరగని ముద్రవేశాయని, భవిష్యత్తులో అన్ని వార్డులలోనూ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ పథకాలే ఆ పార్టీకి విజయాన్ని అందిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

### కాంగ్రెస్ కు ఎదురేలేదు..

### మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి..

మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురేలేదని మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి అన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని స్పష్టమవుతుందని వెల్లడించారు. అభ్యర్థులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి మన్నలు అందుకున్నారని ప్రశంసించారు. ఘనవిజయం సాధించిన తర్వాత తిరిగి కృతజ్ఞతాపూర్వకంగా భారీ ర్యాలీ చేపట్టాలని ఆయన సూచించారు.

### ఉత్సాహంలో కాంగ్రెస్ అభ్యర్థులు

షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అధికార పార్టీకి చెందిన 28 మంది అభ్యర్థులు విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ముమ్మర ప్రచారం చేపట్టిన అభ్యర్థులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ప్రచారంలో ముందడుగు వేశారు. ప్రతిపక్షాలు ఇతర అభ్యర్థుల కన్నా ముందంజలో ఉన్నారు. ప్రచారం చివరి రోజు భారీ ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఇంత పెద్ద భారీ ర్యాలీ చూసి పట్టణ ప్రజలు కూడా ఆశ్చర్యానికి గురయ్యారు. షంషేర్ శంకర్ అంటూ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ..

కొల్లాపూర్ కాంసెన్సీ నేటి శుభోదయ ఫిబ్రవరి 9: కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణ మున్సిపల్ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం పతాక స్థాయికి చేరింది. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పట్టణంలో నిర్వహించిన ర్యాలీకి అపూర్వ స్పందన లభించింది. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ప్రదర్శనలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి ప్రసంగిస్తూ.. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే పట్టణ ముఖచిత్రం మారుతుందని స్పష్టం చేశారు.బిమంత్రి తన ప్రసంగంలో గత మున్సిపల్ ఎన్నికల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. "గత ఎన్నికల్లో నేను బలపరిచిన స్వతంత్ర అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, గౌరవాన్ని నిలబెట్టిన కొల్లాపూర్ పట్టణ ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది. ఆ కృతజ్ఞతతోనే నేడు అధికారంలోకి రాగానే కొల్లాపూర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ ఎన్నికల్లో కూడా అదే స్ఫూర్తితో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించండి. మీరు వేసే ప్రతి ఓటు పట్టణ పురోగతికి పునాది కావాలి" అని భావోద్వేగంగా పిలుపునిచ్చారు. తెలంగాణ సాధనలో కాంగ్రెస్ పాత్రను మంత్రి కొనియాడారు. "తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ రాజకీయంగా దెబ్బతింటుందని తెలిసి కూడా సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారు. దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్‌దే. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. అమరవీరుల త్యాగాలను విస్మరించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది" అని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలపై మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. కొల్లాపూర్ పట్టణానికి దాహార్తిని తీర్చే సోమశిల వద్ద ఉన్న నీటి మోటార్లను కూడా అమ్ముకున్న నీచ చరిత్ర గత పాలకులది. ప్రజల ప్రాథమిక అవసరాలను గాలికొదిలేసిన వారికి మళ్ళీ ఓట్లు



అడిగే నైతిక హక్కు ఉందా?" అని ప్రశ్నించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన పాలకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.బిమౌలిక సదుపాయాలు,

నిరంతర తాగునీరు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థే మా అజెండా. పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి. అభివృద్ధి వైపు నడిచే అభ్యర్థులకు మీ మద్దతు ప్రకటించండి" అని మంత్రి జూపల్లి పట్టణ వాసులను అభ్యర్థించారు.

## మచిలీపట్నం పోర్ట్ అభివృద్ధికి కీలక నిర్ణయాలు

### మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి



మచిలీపట్నం, ఫిబ్రవరి 9 ( అజాయ్ నారగాని - నేటి శుభోదయ) మచిలీపట్నంలో షిప్ బిల్డింగ్ మరియు షిప్ రిపేర్ సౌకర్యాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం హర్షణీయమని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా మచిలీపట్నం పోర్ట్‌కు మరిన్ని అవకాశాలు లభించి, ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దిశలు తెరుచుకుంటాయని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుకు అవసరమైన అధికారాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పోర్ట్ అభివృద్ధి వేగవంతం కానుందని ఎంపీ బాలశౌరి అన్నారు. ఈ చర్యలతో మచిలీపట్నం పోర్ట్ రూపురేఖలు మారి, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. షిప్ బిల్డింగ్ మరియు షిప్ రిపేర్ సౌకర్యాల ఏర్పాటుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నామని, దీని ద్వారా ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. బందరు ప్రజల దీర్ఘకాలిక కల నెరవేరే దిశగా ఈ నిర్ణయాలు కీలకంగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ అంశానికి సంబంధించిన జివోను జారీ చేసి అనుమతులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంపీ బాలశౌరి కృతజ్ఞతలు తెలిపారు.

## యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 9వ వార్డు బిఆర్ఎస్





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 (నేటి శుభోదయ)అభ్యర్థి దండబోయిన మమత అనిల్ యాదవ్ గారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడప గడప ప్రచారం నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత గారు మరియు మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి

## ఎండి తండాలో డ్రైనేజీ పనులు ప్రారంభం



### సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 09:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని ఎండి తండా గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ మాట్లాడుతూ... గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు కొనసాగుతామని తెలియజేస్తూ గ్రామంలో.. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా రిపేర్ కావడంతో.. గ్రామంలో డ్రైనేజీ సమస్య ఉండకూడదా అనేది ఉద్దేశంతో సర్పంచ్ దగ్గరుండి కొత్త డ్రైనేజీలు వేయించడం జరిగింది అనంతరం నీటి సమస్యలు కరెంటు సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

## ఏనుగుల మడుగు తండాలో డ్వాక్రా భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ గోవింద్ నాయక్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 09 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని ఏనుగుల మడుగు తండా లో మహిళల ఆర్థికాభివృద్ధి మరియు సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే గ్రామంలో డ్వాక్రా భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఏనుగుల మడుగు తండా గ్రామ సర్పంచ్ పి గోవింద్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో డ్వాక్రా భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని, ఈ భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సమావేశాలకు, ఇతర కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ఇది మరో మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ హన్మంత్ నాయక్, వార్డ్ సభ్యులు, సంబంధిత అధికారులు మరియు గ్రామ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ భవన నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ గోవింద్ నాయక్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## సిద్ధాపూర్‌ను గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

### సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్

**చింతగట్టు తండాలో డ్రైనేజీ సమస్యకు మోక్షం.. పనులు ప్రారంభించిన సర్పంచ్**

**సిద్ధాపూర్ గ్రామసభలో కీలక నిర్ణయాలు: అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 09 : కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై గ్రామస్థులతో చర్చించారు. అనంతరం సిద్ధాపూర్ ప్రధాన గ్రామం మరియు చింతగట్టు తండాలో నూతనంగా మంజూరైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (ఖ+ఙ) పనులకు సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాసు నాయక్ మాట్లాడుతూ, సిద్ధాపూర్ గ్రామపంచాయతీని నియోజకవర్గంలోనే ఒక ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రకటించారు, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి సమస్యను ప్రజలు మరియు గ్రామ పెద్దలతో కలిసి సామరస్యంగా పరిష్కరిస్తాం,మురుగునీటి సమస్య లేకుండా చేసేందుకే ప్రాధాన్యత క్రమంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపడుతున్నాం, అలాగే గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు మరియు విద్యుత్ సౌకర్యాల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తాం,గ్రామ అభివృద్ధిలో కేవలం ప్రజాప్రతినిధులే కాకుండా యువకులు, గ్రామస్థులు చురుగ్గా పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఖాజా, ఉప సర్పంచ్ దొబ్బల యాదయ్యతో పాటు వార్డు సభ్యులు కయ్యుం, ఒడ్డే శివానంద్, మల్లేశ్, కవితా, స్రవంతి, జ్యోతి, పిప్పల గణేష్, కిషన్, దిబ్బల జ్యోతి మరియు గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్దేశించిన 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి




ఖమ్మం, నేటి శుభోదయ ::: మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని కలెక్టర్ అన్నారు. ఫిబ్రవరి 9న సాయంత్రం ఐదు గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలు లేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు వారి ప్రాంతాలకు తిరిగి వెళ్లిపోవాలని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని కలెక్టర్ తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 295 పోలింగ్ అధికారులు, 295 ఏపీఓ, 910 ఓపిఓ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు 26 మంది జోనల్ అధికారులు, 38 మంది రూట్ అధికారులు నియమించామన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు 10 ఎస్ఎస్ టీ, 12 వీఎస్ టీ, 12 వీవీటి బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పోటీదారుల వ్యయ నియంత్రణకు 5 గురు ఏ ఇఓ లు, 10 అకౌంటింగ్ బృందాలు ఏర్పాటుచేశామన్నారు. వంద శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. 35 మంది మైక్రో అబ్జర్వార్లను నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు 56 బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ కి పెద్ద తండా లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మధిర మున్సిపాలిటీకి ఖాజీపూర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వైరా మున్సిపాలిటీకి వైరాలోని వెటర్నరీ ఆసుపత్రి, సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటీ లో 28830, మధిర లో 25679, వైరా లో 24689, ఏదులాపురం లో 45256, కల్లూరు మునిసిపాలిటీ లో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు. పోలింగ్ నిర్వహణకు సత్తుపల్లి లో 47, మధిరలో 44, వైరాలో 41, ఏదులాపురం లో 69, కల్లూరు లలో 40 మొత్తంగా 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## మున్సిపల్ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**ఎన్నికల విధుల రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ కేంద్రంను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలి**

**ప్రతి పోలింగ్ కేంద్రానికి సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లు బాధ్యత వహించాలి**

**ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఫిబ్రవరి 11న జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో నిర్వహించే మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్, పెద్దతండాలోని ప్రియదర్శని కళాశాలలో ఏర్పాటు చేసిన




ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ సెంటర్ల లను కలెక్టర్ అనుదీప్ తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిబ్రవరి 10న ఎన్నికల సిబ్బంది అందించే సామాగ్రి పంపిణీకి ముందస్తు ప్రక్రియనుపై దిశానిర్దేశం చేశారు. పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా విధంగా వాహనాల ఏర్పాట్లుతో రూట్ ఆఫీసర్లు భాధ్యత వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటూ, సమయానికి అనుగుణంగా సిబ్బందికి భోజనం ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పెద్ద మున్సిపాలిటీ అయిన ఏదులాపురం నందు ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన చేసుకొని విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్స్ సీలింగ్, స్టాంగ్ రూం సెంటర్ కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే ఉండేలాగా చర్యలు చేపట్టాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన

సదుపాయాలు భోజనం, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. స్టాంగ్ రూం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలని, కౌంటింగ్ కేంద్రాల వద్ద నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని



అన్నారు. పోలింగ్ కు ముందురోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం రిటర్నింగ్ అధికారి నవీన్ బాబు, ఖమ్మం రూరల్ తహసీల్దారు రాంప్రసాద్, ఎంపీడీవో లు సురేందర్, ఎర్రయ్య, మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ప్రియదర్శిని కళాశాల యాజమాన్యం నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల పోలింగ్ రోజున వేతనముతో కూడిన సెలవు

### కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ ::: మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ఖమ్మం జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ (డీసీఎల్) కె. విజయభాస్కర్ రెడ్డి పోలింగ్ రోజున కార్మికులకు సెలవు ప్రకటిస్తూ సోమవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు మునిసిపల్ ఎన్నికలు జరుగుతున్న పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ ఆఫీసులు, షాపులు, వాణిజ్య సంస్థలు, ఇతర పరిశ్రమల యజమానులు తమ ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని ఆదేశించారు. ఆయా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సెలవుతోపాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరుగుతున్న ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మునిసిపల్ పరిధిలో విధిగా ఆయా సంస్థల నిర్వాహకులు తమ కార్మికులకు, సిబ్బందికి సెలవు ఇవ్వాలని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులకు ఏ విధంగానూ జీతం కట్ చేయరాదని కార్మిక డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్, తెలంగాణా షాప్స్, ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిందేనని అన్నారు. కార్మికుల, ఉద్యోగుల ఓటు హక్కు వినియోగానికి ఆటంకం కలిగించినా, సెలవు, సమయం ఇవ్వకపోయినా తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ఈ అంశంలో ఫిర్యాదులు అందితే సంబంధిత సంస్థపై, పరిశ్రమపై, షాపుపై చట్టప్రకారం చర్యలు తప్పవని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే నిజామాబాద్ అభివృద్ధి

### బిజెపి,కాంగ్రెస్ చేసిందేమీ లేదు: మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 09 నేటి శుభోదయ: నిజామాబాద్ నగరంలో గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్,బీజేపీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పటికీ ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని మాజీ అర్బన్ శాసనసభ్యులు గణేష్ బిగాల తీవ్ర విమర్శలు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నగరంలోని ప్రతి గల్లీలో రోడ్లు వేసి,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి,నూతన కలెక్టరేట్,ఐటీ హబ్,మున్సిపల్ భవనం,మినీ ట్యాంక్ బండ్ వంటి అభివృద్ధి పనులను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఈ అభివృద్ధిని ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని,కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని,రూ.4000 పెన్షన్ అందిస్తామని కాంగ్రెస్ నాయకులు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని గణేష్ బిగాల ఆరోపించారు. రూ.200 పెన్షన్‌ను రూ.2000కు పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని ప్రభుత్వానికి ఓటు వేయాలా అని ప్రజలను ప్రశ్నించారు. బిజెపి ఎమ్మెల్యే నగర అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని గణేష్ బిగాల విమర్శించారు. నిధులు ఇవ్వకపోతే తన సొంత ట్రస్ట్ ద్వారా అభివృద్ధి చేస్తానని చెప్పిన హామీ ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. నగరంలో విద్యుత్ సమస్యలు,చీకటి వీధులు పాలన వైఫల్యానికి నిదర్శనమని చెప్పారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం

### ఐటి మంత్రి శ్రీధర్ బాబు



మంథని/పెద్దపల్లి,ఫిబ్రవరి-09 నేటి శుభోదయ: మున్సిపల్ ఎలక్షన్లో చివరి రోజు ప్రచారంలో భాగంగా మంథని ప్రధాన చౌరస్తా లోని శ్రీపాదరావు విగ్రహం నుండి అంబేద్కర్ చౌక్ వరకు రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలకు అందజేస్తూ ముందుకు వెళ్తుందని ఎక్కడ కూడా అవినీతి జరగకుండా నేరుగా పేదలకు చేరవేస్తున్నామని రానున్న రోజులలో మరింత మంథని పట్టణాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంథని నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకురావడం జరిగిందనీ అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ 13 మంది అభ్యర్థులను గెలిపించడం ద్వారా మంథని పట్టణశీ కు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి జరుగుతుందని పనిచేసే వారికే ఓటు వేయాలని కోరడం జరిగింది. ప్రతిపక్షాలకు ఓటు వేయడం వృధా అని తెలిపారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు ఇల్లు లేని



నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు, మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కుట్టుమిషన్ల ద్వారా మహిళలకు జీవనోపాధి కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. ఇప్పటికే మంథని మున్సిపల్ కార్యాలయం సంబంధించినటువంటి నిర్మాణ పనులు జరుగుతున్నాయి, దరఖాస్తుదారులు ఎవరైనా వచ్చిన వెంటనే దరఖాస్తుకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి వారికి త్వరితగతిన విచారణ చేసి పనులు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రతి ఒక్కరికి వైద్యం అందాలనే ఉద్దేశంతో మంథనిలో ఐదు పడగల డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎంపీడీవో ఆఫీస్ దగ్గర్లో నూతన 50 పడకల ఆసుపత్రికి నిర్మాణ పనులు జరుగుతున్నాయని త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి శ్రీధర్ బాబు గ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్న అభ్యర్థులను గెలిపించుకొని మన మంథని పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని ప్రతి ఒక్కరూ చేతి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ 13 వార్డు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు మంథని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 13 వార్డులకు సంబంధించిన మున్సిపల్ కాంగ్రెస్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికల సందర్భంగా సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మునిసిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని మునిసిపాలిటీల పరిధిలో పని చేసే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వాణిజ్య సంస్థ, దుకాణం, వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు ఈ నెల 11 (పోలింగ్ రోజున) వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న పోలింగ్ జరిగే ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మునిసిపల్ పరిధి ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఉపయోగిస్తున్న కార్యాలయ, విద్యా సంస్థల భవనంలో ఉన్న సిబ్బందికి, విద్యార్థులకు ఎన్నికల ముందు రోజు ఫిబ్రవరి 10న లోకల్ హాలిడే, ఎన్నికల రోజున ఎన్నికలు జరిగే ప్రాంతాలలో స్థానికంగా సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. దుకాణ, వాణిజ్య సంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మునిసిపల్ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల కన్వెన్షన్ 2026లో జాతీయ లీడర్‌షిప్ అవార్డు ప్రదానం

**విశేష సేవలందించినందుకు శ్రీ లక్కకుల అనిల్ కుమార్ జాతీయ లీడర్‌షిప్ 2026**



షాద్ నగర్ నియోజకవర్గ మేటి శుభోదయ ప్రతినిధి, ఫిబ్రవరి 09: న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ మానవ హక్కుల కన్వెన్షన్--2026 కార్యక్రమం అత్యంత ఘనంగా, గౌరవప్రదంగా సాగింది ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై మానవ హక్కుల పరిరక్షణ సామాజిక సేవలు ప్రజా సంక్షేమ రంగాలలో విశేష సేవలందించినందుకు శ్రీ లక్కకుల అనిల్ కుమార్ జాతీయ లీడర్‌షిప్ అవార్డు--2026ను ప్రదానం చేశారు ఈ అవార్డును ప్రముఖ సామాజిక నాయకురాలు శ్రీమతి కరుణ గోపాల్ మేడమ్ అందజేశారు ఆమె ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ అధ్యక్షురాలిగా ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ స్వతంత్ర డైరెక్టర్‌గా యూనియన్ మంత్రిత్వ శాఖ పెట్రోలియం ఒ సహజ వాయువు, మరియు బీజేపీ జాతీయ ఇన్‌చార్జ్ మహిళా విధానాలు ఒ పరిశోధనగా సేవలందిస్తున్నారు. ఈ కార్యక్రమం నేషనల్ హ్యూమన్ రైట్ గ్రాండ్ కంట్రోల్ బ్యూరో జాతీయ అధ్యక్షులు డా. రణధీర్ కుమార్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది ఈ సందర్భంగా డా. రణధీర్ కుమార్ మాట్లాడుతూ,మానవ హక్కుల పరిరక్షణలో అంకితభావంతో పనిచేసే నాయకత్వం సమాజానికి ఎంతో అవసరమని పేర్కొంటూ అవార్డు గ్రహీత చేసిన సేవలను ప్రశంసించారు ఈ కన్వెన్షన్‌కు దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు న్యాయ నిపుణులు సామాజిక కార్యకర్తలు మానవ హక్కుల పరిరక్షకులు హాజరై మానవ హక్కుల అంశాలపై లోతైన చర్చలు జరిపారు అవార్డు స్వీకరించిన అనంతరం శ్రీ లక్కకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ గౌరవాన్ని అందించిన నేషనల్ హ్యూమన్ రైట్ గ్రాండ్ కంట్రోల్ బ్యూరో జాతీయ నాయకత్వానికి గౌరవ అతిథులకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ పురస్కారాన్ని తన బృందానికి మరియు సమాజ సేవలో నిబద్ధతతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నట్లు చెప్పారు మానవ హక్కుల పరిరక్షణలో నిబద్ధతతో పనిచేసే నాయకులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నేషనల్ హ్యూమన్ రైట్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో సంస్థ కొనసాగిస్తున్న ప్రయత్నాలకు ఈ జాతీయ లీడర్‌షిప్ అవార్డు మరో నిదర్శనంగా నిలిచింది.

# నిమ్మతోట రోడ్ల సమస్యను శ్రీకాంత్ దృష్టికి తీసుకువచ్చిన మహిళలు

**సొంత సొమ్ముతో తాత్కాలిక పనులు చేయించిన జనసేన పార్టీ శ్రీకాంత్**



గుడివాడ,ఫిబ్రవరి 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నిమ్మతోటలో రోడ్లు సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన శ్రీకాంత్ తన సొంత ఖర్చు తో తాత్కాలికంగా చక్కాముక్క వేయించి వారి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో శాసనసభ్యులు వెనిగండ్ల రాము సహకారంతో అక్కడ శాశ్వత పరిష్కారంగా వారికి సిసి రోడ్లు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని చెప్పి తెలియజేశారు. స్థానికులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోని పరిస్థితుల్లో జనసేన శ్రీకాంత్ కి చెప్పటం మా సమస్యను తాత్కాలికగా పరిష్కరించినందుకు సంతోషం తెలియచేసారు. అలాగే ఎమ్మెల్యే రాము తో చెప్పి సిమెంట్ రోడ్లు వేయిస్తారు అని నమ్మకం ఉందని తెలియజేశారు. త్వరగా రోడ్లు వేయించాలని కోరుతూ బూరగడ్డ శ్రీకాంత్ కు వినతిపత్రం ఇచ్చి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక 29వ వార్డు టిడిపి నాయకులు ఎస్.తిరుపతి, చీకటి సూర్యనారాయణ, మొక్కపాటి సూర్యం,శ్రీను, జనసేన నాయకులు కంచనపల్లి సీతారాం, బుడమారాజు, శేషం మురళీకృష్ణ, సాయి పవన్, వెంకటేష్, స్థానికులు రాజులపాటి ఫణి, కుమారి, సత్యవతి, నాగేశ్వరరావు, కృష్ణవేణి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలపై పోలీస్ కమిషనర్ సమీక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 09 నేటి శు భోదయ: నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.డబ్బు,మద్యం అక్రమ రవాణాను అడ్డుకోవాలని,ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు.ఎన్నికల వేళ అండర్ సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నిజామాబాద్, బోధన్, ఆర్మూర్,భీంగల్ ప్రాంతాల్లో ఉత్తర్వులు అమల్లో ఉంటాయని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఫిబ్రవరి 9 సాయంత్రం 5 గంటల నుంచి ఫిబ్రవరి 14 ఉదయం 10 గంటల వరకు ఐదుగురికిపైగా గుమికూడరాదని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# మధిరను రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతా

**రాజకీయాలు కాదు అభివృద్ధి కావాలి**
**మధిర అభివృద్ధి పనులకు అనుమతులు వచ్చాయి, అమలుకు మంచి పాలకవర్గం కావాలి**
**రాజకీయాలకు అతీతంగా మధిర పట్టణ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిరను రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా, రాజకీయాలు కాదు అభివృద్ధి కావాలి, మధిర ప్రజలకు ఏ అవసరం వచ్చినా నేను సిద్ధంగా ఉంటానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రోడ్ షోకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది ఇది ఒక అంది వచ్చిన అవకాశం, మున్సిపాలిటీలోనూ కాంగ్రెస్ అభ్యర్థులను



గెలిపించుకుంటే మధిర పట్టణ అభివృద్ధికి అవకాశం లభిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో లేము అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నిధులు మంజూరు చేయలేదు, మున్సిపాలిటీ పాలకవర్గం కూడా కాంగ్రెస్ చేతిలో లేకపోవడంతో వారు అభివృద్ధి చేయలేకపోయారని ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది అదృష్టవశాత్తు తాను డిప్యూటీ సీఎం గా ఉన్నాను ప్రత్యేకంగా తాను ఆర్థిక, విద్యుత్తు, ప్రణాళిక శాఖలు చూస్తున్నానని మధిర పట్టణ అభివృద్ధికి ఇది ఒక చక్కని అవకాశం అని తెలిపారు. మధిర సమగ్ర అభివృద్ధికి అనేక రకాల పనులకు అనుమతులు వచ్చాయి, ఆ పనులన్నీ చక్కగా ప్రణాళికా ప్రకారం నిరుపయోగం కాకుండా పూర్తి చేయాలంటే మంచి పాలకవర్గం ఉండాలి అందుకే అన్ని విధాల ఆలోచించి బరిలో దింపిన కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను గెలిపించాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ముగిసిన తర్వాత పట్టణంలోని అన్ని వర్గాల నుంచి రాజకీయాలకు అతీతంగా ప్రముఖులను ఎంపిక చేసి మధిర పట్టణ అభివృద్ధి అథారిటీని ఏర్పాటు చేసి వారి సలహా సూచనలతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కోసం ఎన్ని వేలకోట్లయినా ఖర్చు చేస్తామని భరోసా ఇచ్చారు. వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి పరిశ్రమలు ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. ఇండస్ట్రియల్ పార్కులో వారికి ప్రత్యేకంగా స్థలాలు కేటాయిస్తాం అన్నారు. రాజకీయాలకు అతీతంగా అంతా కలిసి మధిర పట్టణం మనది అన్న భావనతో అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఇటు కాంగ్రెస్ అటు తెలుగుదేశం మద్దతుతో స్వతంత్రంగా పోటీ చేస్తున్న అభ్యర్థులను అన్ని విధాల ఆలోచించి పోటీలో దించాం వ్యక్తులు, సంస్థల నిర్ణయాలను గౌరవించాలి వారు ఖరారు చేసిన అభ్యర్థులను గెలిపించాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి, మధిర పట్టణం అభివృద్ధికి పునాదులు వేసుకుందాం... కావలసిన పనులన్నీ పూర్తి చేసుకుందాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మధిర పట్టణ ఓటర్ల అమూల్యమైన ఓటు వృధాగా పోనివ్వను మధిర పట్టణ అభివృద్ధి ఎందుకు ఆగుతుందో చూద్దామని, మధిర పట్టణ అభివృద్ధి రథం ఆగదని అన్నారు. మధిర మనది మీరందరూ కలిసి వరుసగా నాలుగు సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి పంపారు డిప్యూటీ సీఎం గా, ఆర్థిక మంత్రిగా అవకాశం దక్కింది ఈ అవకాశాన్ని అభివృద్ధికి ఉపయోగించుకుందాం అని తెలిపారు. తాను తీసుకువచ్చిన నిధులు క్షేత్రస్థాయిలో సక్రమంగా ఖర్చు చేసేందుకు, నాణ్యతతో పనులు పూర్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కూటమి పక్షాన అన్ని ఆలోచించి నిలబెట్టిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని డిప్యూటీ సీఎం ఓటర్లను కోరారు. రాష్ట్రంలోని వనరులు, సంపద ప్రజలకు పంచే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.



రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ లో భాగంగా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రేషన్ కార్డుల కోసం పేదలు బడుగు బలహీన వర్గాలు 10 సంవత్సరాల పాటు ఎదురు చూశారు ప్రజా ప్రభుత్వం రాగానే అర్హత కలిగిన అందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యం కోళ్ల దానాకు లేదా అమ్ముకోవడానికి వాడుకునేవారు కానీ నేడు బహిరంగ మార్కెట్లో 50 నుంచి 55 రూపాయలు పలుకుతున్న సన్నబియ్యాన్ని ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున లెక్క కట్టి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేదలకు డబ్బు ఆదా అయితే కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని భావించి ప్రజా ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందని పేదల పక్షాన విద్యుత్ శాఖకు ప్రతి నెల ఆర్థిక శాఖ నుంచి డబ్బులు చెల్లిస్తున్నామని తెలిపారు. మహిళలను మహాలక్ష్మిలుగా గౌరవిస్తూ రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో కైనా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించాం ఆడబిడ్డల పక్షాన ఉచిత బస్సు చార్జీలను రవాణా శాఖకు ప్రతినెలా ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. మహిళలు వారి అవసరాలకు ఎటైనా వెళ్లాలంటే ఇంట్లో వారిని డబ్బులు అడగకుండా వారు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతికేలా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. వర్షానికి తడుస్తూ ఎండలో ఎండుతూ గాలి దుమారానికి తలుపు కిటికీలు లేక అల్లాడిన పరిస్థితి కూలి పనికి పోతే ఇంట్లో ఉన్న బియ్యాన్ని కుక్కలు బిల్లులు తిని పోయిన దుస్థితి ఈ పరిస్థితులను అర్థం చేసుకొని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని అన్నారు. మొదటి దశలో మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 చొప్పున నాలుగున్నర లక్షల నిర్మిస్తున్నాం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తరహా ఇళ్ల నిర్మాణం దేశ చరిత్రలోనే ఎవరు చేయలేదని అన్నారు. కుటుంబంలో తల్లిదండ్రులు లేదా పిల్లలు అనారోగ్యానికి గురైతే ఉన్న పొలం లేదా భార్య పుస్తెలు అమ్ముకునే పరిస్థితి ఉంది ఈ దుస్థితి ఎవరికి ఈ రాకూడదని ఆలోచనతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 10 లక్షల వరకు పెంచామని తెలిపారు. పిల్లలు చదువుకోవడానికి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. చదువుకున్న విద్యార్థులు ఉద్యోగాల కోసం నైపుణ్యం ఆధారిత పాలిటెక్నిక్ కళాశాల, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మదిరలో ఏర్పాటు చేశామని తెలిపారు. వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవన నిర్మాణాలు చేపట్టామన్నారు. పోటీ పరీక్షల కోసం మన బిడ్డలు హైదరాబాద్కు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండటం కోసం మధిర డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేశాం రాష్ట్రంలోనే ఉత్తమ ఉపాధ్యాయులతో ఆన్లైన్లో పోటీ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తున్నామని తెలిపారు. భారీ వరదలు వస్తే మధిర పట్టణంలోకి నీరు రాకుండా ఏటి పొడవునా రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని రాయపట్నం బ్రిడ్జి నుంచి రైల్వే బ్రిడ్జి వరకు భారీ రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. సాయంత్రం వేళ కుటుంబంతో వెళ్లి ప్రశాంతంగా గడిపేందుకు ఏటి పొడవునా వాకింగ్ ట్రాక్ చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈదురు గాలులు భారీ వర్షం వచ్చిన రేపు పాటు కరెంటు పోకుండా ఉండేందుకు అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ద్వారా కరెంటు సరఫరా అయ్యే వ్యవస్థను నెలకొల్పుతున్నట్టు తెలిపారు.

# సేవా పురస్కారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్ అనంతరం వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను గుర్తించి రాష్ట్ర కమిటీ సభ్యులు, గాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సినీ నటులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ వెంకటేష్ ముదిరాజ్ అవార్డు కమిటీ సభ్యుల కి ధన్యవాదాలు తెలిపారు.

# బూస్టర్ ఏర్పాటు త్రాగు నీటి ప్రెషర్ సమస్యకి శాశ్వతంగా పరిష్కారం..

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా హై ప్రెజర్ బూస్టర్ ను నల్లగండ్ల ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ , పలు బస్తిలలో గత కొంత కాలంగా లోప్రెషర్ త్రాగు నీరు వస్తున్నాయని తమకు హై ప్రెషర్ త్రాగునీటి సదుపాయం కల్పించాలని బస్తీ వాసులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ను కోరారు. అందుకు కార్పొరేటర్ స్పందిస్తూ.. తక్షణ చర్యలు చేపట్టి బస్తివాసులకు మెరుగైన త్రాగునీటి సదుపాయం కల్పించాలనే సంకల్పంతో.. ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో చర్చించి ముఖ్యంగా గోపి నగర్ గుట్ట ప్రాంతంలో, నెహ్రూ నగర్ పరిసర బస్తీ వాసులకు హై ప్రెషర్ త్రాగునీటి సదుపాయం కొరకు 'బూస్టర్' ను అందుబాటులోకీ తీసుకువచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందులో భాగంగా ప్రధానంగా లోప్రెషర్ త్రాగు నీటి సమస్యను అధిగమించమని పేర్కొన్నారు. డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దామని అన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.గోపినగర్, నెహ్రూనగర్ తదితర బస్తీ వాసులు కార్పొరేటర్ హై ప్రెషర్ త్రాగునీటి కోసం ఎంతగానో కృషి చేశారని వారికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం నరేందర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు యాదాగౌడ్, వార్డు మెంబర్ పర్వీన్ బేగం, గఫూర్, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యడ లక్ష్మణ్, యాదవ్, రవి యాదవ్, రాజ్ కుమార్, నరసింహ రెడ్డి, శ్రీకాంత్, నరసింహ, మహేందర్ సింగ్, దస్తగిర్, షకీల్, సాయన్న, సత్యనారాయణ, రవి, ముంతాజ్ బేగం, రేణు, మహేష్ చారీ, సలీం, సాయి, మహేష్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణుల ముమ్మర ప్రచారం..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కోఆర్డినేటర్ , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న పబ్బే శ్రీనివాస్ తో కలిసి గడప గడపకు ముమ్మరంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ ప్రచారంలో మియాపూర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్, రవికుమార్ గౌడ్ , వారి టీమ్ సభ్యులు చురుకుగా పాల్గొని, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన గత రెండు సంవత్సరాల అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.అనంతరం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన మహిళా ఆత్మీయ సమ్మేళనంలో పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీలు , శిశు సంక్షేమ శాఖల క్యాబినెట్ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళ బలపడితే కుటుంబం, కుటుంబం బలపడితే దేశం బలపడుతుందని ఆమె పేర్కొన్నారు.మహిళలు ముందుకు వస్తే సమాజం ముందుకు సాగుతుందని, మహిళల ఆశలు, అవసరాలు, హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మహిళా సాధికారతే సమాజ అభివృద్ధి అని, అదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని అన్ని 24 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో యలమంచి ఉదయ్ కిరణ్, రవికుమార్ గౌడ్‌తో పాటు రాధాకృష్ణ, వంశీ, రత్నాచారి, ప్రవీణ్, నాగ సాయి తదితరులు, అలాగే పలువురు సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# 24వ వార్డు అభ్యర్థిగా ప్రజా సేవకు అంకితమవుతా ఆశీర్వదించండి

**రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ సిపిఐ అభ్యర్థి సునావత్ పాండురంగా**




ఖమ్మం , ఏదులాపురం, నేటి శుభోదయ ::: 24వ వార్డులో విస్తృతంగా ప్రచారం చేస్తున్న సిపిఐ అభ్యర్థి సునావత్ పాండురంగా గత 30 సంవత్సరాలుగా డిప్యూటీ కలెక్టర్ గా ప్రజలకు సేవలందించి ఉద్యోగ విరమణ చేశాను.ఇప్పుడు ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న 24వ వార్డు ప్రజలకు సేవలం దించాలనే సంకల్పంతో మీముందుకు వస్తున్నా. మీ అమూల్యమైన ఓటును బ్యాలెట్ పేపర్ లో సీరియల్ నెంబర్ 2 కంకికొడవలి గుర్తుపై వేసి నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా ఇందులో భాగంగా గడపగడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నాను. ప్రచార కార్యక్రమంలో నాయకులు అజ్మీర రాంమూర్తినాయక్ తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు, బానోత్ రామ్కోటి సీపీఐ జిల్లా సమితి సభ్యులు,ఏదులాపురం, లింగా రమేష్ సూర్యనగర్ ఇన్చార్జి, భూక్యా నాగరాజు చిన్నతండా ఇన్ ఛార్జి,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించిన

## - తలసాని శ్రీనివాస్ యాదవ్

### పాల్గొన్న మీడియా కమిటీ చైర్మన్ సామా శ్రీధర్ దంపతులు



గజ్వేల్ నియోజకవర్గం 09 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు తలసాని శ్రీనివాస యాదవ్ , గోల్డ్ మెన్ ప్రముఖ సంఘ సేవకులు దర్గా చిన్న



గౌడ్ తో పాటుగా పలువురు ప్రముఖుల చేతుల మీదుగా నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐ హెచ్ ఆర్ సి ఐ వారికి అభినందనలు తెలుపుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తీర్చే విధంగా కృషి చేయాలని వారికి సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్లు వాకా కృష్ణారావు, ఎల్లంకి వీరేశం , నేషనల్ పి ఆర్ ఓ గుండా శ్రీనివాస్ , సేవాదళ్ నేషనల్ చైర్మన్ రాఘవేంద్ర , వైస్ చైర్మన్ దివ్య , నేషనల్ లీగల్ అడ్వైజర్ క్రాంతి కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వాడకట్టు శ్రీకాంత్, తెలంగాణ మీడియా కమిటీ చైర్మన్ సామా శ్రీధర్, రాష్ట్ర పొలిటికల్ కమిటీ చైర్మన్ రామానుజులు, పొలిటికల్ కమిటీ వైస్ చైర్మన్ కూతురు రాజు గౌడ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బుస రమేష్, కిరణ్ గౌడ్, రాష్ట్ర మహిళా విభాగ్ కార్యదర్శి మేకల దీప, మంజుల , సిద్దిపేట జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు సామా ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బీఐ ఫైనాన్షియల్ లిటరసీ వీక్ 2026 పోస్టర్ ఆవిష్కరణ

### గ్రామస్థాయి వరకు ఆర్థిక అవగాహన విస్తరణే లక్ష్యం

### అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 09 నేటి శుభోదయ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 09 నుంచి 13 వరకు నిర్వహించనున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్--2026 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."కేవైసీ యువర్ ఫస్ట్ స్టెప్ టు సేఫ్ బ్యాంకింగ్" అనే అంశంపై ఈ ఏడాది ఫైనాన్షియల్ లిటరసీ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల్లో నో యువర్ కస్టమర్ నిబంధనలపై అవగాహన పెంపొందించడం, సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీ ప్రాముఖ్యత,ఖాతా భద్రత,కేవైసీ లకు సంబంధించిన మోసాల నివారణ,మనీ మ్యూలింగ్ వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్థిక అవగాహన మరింత విస్తృతంగా చేరేలా గ్రామ సభలు,అవగాహన శిబిరాలు,సమావేశాల ద్వారా బ్యాంకులు,సంబంధిత శాఖలు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఆర్ఎల్ఎం పరిధిలోని స్వయం సహాయక సంఘాలు,గ్రామ సంఘాలు,మండల సమాఖ్యలు ద్వారా విస్తృత స్థాయిలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని తెలిపారు.అలాగే పట్టణ ప్రాంతాల్లో కూడా పట్టణ స్వయం సహాయక సంఘాలు,వార్డు స్థాయి సంఘాల సమావేశాల ద్వారా ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అడిషనల్ కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో కాంగ్రెస్ జోరు, రోడ్ షోలతో జాతర వాతావరణం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రోడ్ షోలకు వెల్లువెత్తిన జనసమూహం



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు నిర్వహించిన రోడ్ షోలు మధిర పట్టణాన్ని జనజాతరగా మార్చాయి. ఎటు చూసినా కాంగ్రెస్ జెండాలు, జేజేలు, నినాదాలతో పట్టణమంతా మార్మోగింది.

#### ఆడబిడ్డల హారతులతో అభిమానం

రోడ్ షోల సందర్భంగా మహిళలు, ఆడబిడ్డలు హారతులు పట్టి డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం పలికారు. ఆశీర్వాదాలతో, అభిమానం చాటుకుంటూ వారు చూపిన ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి వీధిలో భట్టిపై ప్రజాభిమాన వర్షం కురిసింది.



#### ఆఖరి రోజు నాలుగు వార్డుల్లో రోడ్ షో

ప్రచారం చివరి రోజు సందర్భంగా 16, 17, 18, 19 వార్డుల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రోడ్ షోలు నిర్వహించారు. కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని రోడ్ షోను విజయవంతం చేశారు. జనసంద్రమధ్య భట్టి ముందుకు సాగుతూ ప్రజలకు, అభిమానులకు అభివాదం చేస్తూ స్పందించారు.



#### కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం, అభివృద్ధి ఖాయం

మధిర మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అంటూ కార్యకర్తలు, ప్రజలు గట్టిగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై నమ్మకంతో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చినట్లు రోడ్ షో స్పష్టంగా చాటింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాయకత్వంలో మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందన్న విశ్వాసం కార్యకర్తల్లో వెల్లువెత్తుతోంది.

# ఎల్లయ్య కు ఘన నివాళులు



కొణిజర్ల, నేటి శుభోదయ ::: కొనిజర్ల మండలం , తనికెళ్ళ గ్రామం మాజీ శివాలయం గుడి చైర్మన్, కమటాల ఎల్లయ్య దశ దిన కర్మ సోమవారం జరిగింది. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ గ్రామీణ వైద్యుల, సమానత్వ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నారపు నాగేశ్వరరావు , నాయకులు తుప్పతీ స్టాలిన్, గుమ్మా రోశయ్య, బండారి బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడి అవార్డు.. కీసర ఆడబిడ్డకి అరుదైన గౌరవం

ఎన్టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 09; మధ్యతరగతి కష్టాలు చూసింది. "కూతురు అంటే పెళ్లి చేసి పంపే బాధ్యత మాత్రమే కాదు, అండగా నిలిచే ఆసరా" అని నిరూపించింది. బయటకు వెళ్లి కోర్సులు చేయలేని స్థితిలో.. ఇంటినే క్లాస్ రూమ్ చేసుకుంది. యూట్యూబ్‌నే గురువుగా మార్చుకుంది.ఈ రోజు.. బర్త్‌డే వీడియోల నుండి న్యూస్ ఛానల్ ఎడిటింగ్ వరకు ప్రతి ఫ్రేమ్‌లో తన మార్క్ చూపిస్తోంది. అవకాశాల కోసం ఎదురుచూడలేదు,తన టాలెంట్‌తో తనే అవకాశాలను సృష్టించుకుంది. అవకాశం ఇస్తే ఆడపిల్ల సాధించలేనిది ఏదీ లేదు! కీసర యువతి తేజశ్రీ ప్రస్థానం.. నేటి తరం యువతకు ఒక మిస్సైల్. శభాష్ తేజశ్రీ పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది.అదే విధంగా, కొందరికి ప్రతిభ పుట్టుకతో వస్తుంది. అలాంటి వారిలో ఒకరు తేజశ్రీ. తేజశ్రీకు వీడియో ఎడిటింగ్ కేవలం ఒక కళ కాదు, ఒక ప్రాణం. చిన్ననాటి నుంచే ఆమెకు సృజన అంటే ఇష్టం. ఇతరులు ఆటలతో, కల్పనలతో మునిగితేలుతున్న వయసులో, తేజశ్రీ ప్రతి ఫ్రేమ్‌లో భావాన్ని పట్టుకోవడం నేర్చుకుంది. ఒక సాధారణ వీడియోను కూడా హృదయానికి తాకేలా మార్చగల శక్తి ఆమె చేతుల్లో ఉంది. ఎడిటింగ్ అంటే సహనం, సృజన,మనసుతో చేసే పని. తేజశ్రీలో ఈ మూడు గుణాలు సహజసిద్ధంగా ఉన్నాయి. ఆమె చేసిన ప్రతి వీడియో ఒక కొత్త స్ఫూర్తిని అందిస్తుంది.కృషి చేస్తే సాధ్యం కానిది ఏమీ లేదని గుర్తు చేస్తుంది.

తేజశ్రీ కథ మనందరికీ ఒక స్ఫూర్తి. మనకు ఇష్టమైన పని పట్ల ప్రేమ, పట్టుదల, నిబద్ధత ఉంటే, ప్రపంచం మన ప్రతిభను గుర్తించకుండా ఉండలేదని ఆమె చూపించింది.

పువ్వు పరిమళం పంచినట్టే, తేజశ్రీ తన ప్రతిభతో స్ఫూర్తిని పంచుతోంది.

ఆమె ప్రయాణం మనందరికీ ఒక ప్రేరణ "పుట్టుకతోనే స్ఫూర్తి" అని చెప్పగలిగే ఓ ఉదాహరణ.

అవకాశాలు కల్పిస్తే మహిళ రాణించలేని రంగం లేదు.



ఇంటికే పరిమితమైనా ప్రొఫెషనల్ వీడియో ఎడిటర్గా రాణించిన కీసర యువతి తేజశ్రీ.

అవకాశం లభిస్తే మహిళలు సాధించలేని పని లేదని నిరూపించింది తేజశ్రీ. చదువులు పూర్తయ్యాక ఇంట్లో ఖాళీగా కూర్చోవడం కన్నా, తనకు ఇష్టమైన దారిని ఎంచుకోవాలని నిర్ణయించుకుంది. "ఏదైనా కొత్తగా నేర్చుకోవాలి, స్వంతంగా ఎదగాలి"అనే తపన ఈ రంగానికి ఆమెను నడిపించింది.

తనకు చిన్నప్పటి నుంచే వీడియోలు, విజువల్ ప్రెజెంటేషన్లపై ఆసక్తి ఉండేది. మొదట సరదాగా మొబైల్‌లో చిన్న వీడియోలను ఎడిట్ చేస్తూ ప్రారంభించింది. ఆ ఆసక్తే క్రమంగా ఆమెకు వృత్తిగా మారింది. బయట కోర్సులు చేయలేని పరిస్థితుల్లో కూడా తేజశ్రీ వెనుకడుగు వేయలేదు. యూట్యూబ్‌లో లభించే వీడియో ట్యుటోరియల్స్ ద్వారా స్వయంగా వీడియో ఎడిటింగ్ నేర్చుకుంది. కట్, ట్రిమ్, మ్యూజిక్ సింక్, ఎఫెక్ట్స్, కలర్ గ్రేడింగ్, ఎక్స్‌పోర్ట్ ఇలా ఒక్కొక్క దశలో నేర్చుకుంటూ తన ప్రతిభను మరింత పదును పెట్టుకుంది. కొద్దికాలంలోనే పెళ్లి వీడియోలు, యూట్యూబ్ ఛానెల్స్‌కి సంబంధించిన న్యూస్ ఐటమ్స్ ఎడిటింగ్ చేస్తూ ప్రొఫెషనల్ ఎడిటర్‌గా పేరు సంపాదించింది. ప్రత్యేకత ఏమిటంటే ఈ అంతా ఆమె ఇంటి నలుమూలల మధ్య నుంచే సాధించింది. ఒక ల్యాప్‌టాప్, నెట్ కనెక్షన్, నేర్చుకోవాలనే ఆసక్తి ఇవే ఆమె ఆయుధాలు."అవకాశం కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదు. ఉన్న పరిస్థితులను ఉపయోగించుకుంటే చాలు, విజయమే మనదవుతుంది" అని తేజశ్రీ చెప్పింది.

తేజశ్రీ విజయగాధ అనేక యువతీ యువకులకు, ముఖ్యంగా ఇంటి వద్దే అవకాశాలను వెతుక్కుంటున్న మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఆమెలాంటి మహిళలు సమాజానికి ఆదర్శం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక.

తేజశ్రీకు మన హృదయపూర్వక అభినందనలు.

ఆమె ఇంకా ఎన్నో ఎత్తులకు ఎదిగి, మరెంతో మందికి దారిదీపమవాలని ఆకాంక్షిస్తున్నాం.

అంతర్జాతీయ గుర్తింపు పొందిన మదర్ సర్వీస్ సొసైటీ సేవా సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిని ప్రోత్సహిస్తూ స్వతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు జాతీయ సేవా పురస్కారాలు ప్రముఖుల చేత ప్రదానం చేస్తున్నారు. అందులో భాగంగానే తేజశ్రీ ఫిబ్రవరి 11న విజయవాడలో అల్లూరి సీతారామరాజు జాతీయ సేవా పురస్కరం అందుకోనున్నారు. నన్ను గుర్తించి నన్ను అవార్డుకు ఎంపిక చేసిన మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు. తేజస్వికి అల్లూరి సీతారామరాజు జాతీయ సేవ పుష్కరం రావడం పట్ల పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతు హర్షం వ్యక్తం చేశారు

# అభివృద్ధి ముందుకు సాగడానికి, సంక్షేమ ఫలాలు అందరికీ చేరడానికి

### కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆలోచన చేసే ప్రభుత్వం మాది

### అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చాం

### మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎన్ని వేల కోట్లయినా ఇస్తాం

### ప్రజా ప్రభుత్వంలో పట్టణాల్లో ప్రశాంత వాతావరణం

### తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఒడి ఒడిగా ముందుకు సాగడానికి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు చేరడానికి ఎన్నికలు జరుగుతున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మధిర పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్, విద్యా రెండు శాఖలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నాయి వారు ఈ రెండు శాఖలపై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు. మురుగు నీటిని శుద్ధి చేసేందుకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎస్టీపీలు మంజూరు చేశారని, పట్టణాల్లో ఆసుపత్రులు, విద్యావ్యవస్థ, ఎలక్ట్రిసిటీ ఈ రంగాల్లో ప్రపంచంలో వస్తున్న పరిణామాలకుఅనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని



తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ప్రతినెలా 15వ తారీకు తర్వాతే వచ్చేవి కానీ మేము అధికారంలోకి రాగానే ప్రతి నెల మొదటి తారీకునే టెన్షనుగా ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జీతాలు జమ చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం కృషి చేస్తుంది, ఉద్యోగుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా కార్యక్రమాన్ని అమలు చేయబోతున్నాం ఇవన్నీ నిరంతరం కొనసాగాలి, ఉద్యోగులు ప్రభుత్వంతో కలిసి నడవాలి ఉద్యోగ వర్గాలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని డిప్యూటీ సీఎం కోరారు. 2047 విజన్ డాక్యుమెంట్ ను ఇటీవల గ్లోబల్ సమ్మిట్లో విడుదల చేశాం. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాం ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకుందని తెలిపారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టణాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు అన్ని రంగాలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచాలన్న ఆలోచనలను గత ప్రభుత్వం చేయలేదని అన్నారు. అటువంటి వారికి ఓట్లు వేస్తే సన్న బియ్యం పోయి తిరిగి మొద్దు బియ్యం వస్తాయి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉండదు, ఉద్యోగుల జీతాలు ప్రతినెలా 15వ తారీకు తర్వాతే పడతాయి అన్నారు. గతంలో అధికారంలో ఉన్నవారు పట్టణాల్లో వాళ్లను ఇబ్బందులకు గురి చేశారు శాంతి భద్రతలు లేకుండా పోయాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు జవాబుదారీగా ఉండాలని శాంతియుత వాతావరణం లో పట్టణాలు అభివృద్ధి చెందాలని అధికారులను ఆదేశించాము, అంతటా ప్రశాంత వాతావరణం నెలకు ఉందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ నగరాలు పట్టణాలన్నిటిలో సాధ్యమైనంత మేరకు మౌలిక సదుపాయాలను, మెరుగైన వసతులు కల్పిస్తూ ముందుకు పోతుందని తెలిపారు. అర్హత కలిగిన పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చామని, బహిరంగ మార్కెట్లో 55 రూపాయలు కిలో పలికే మేలు రకం బియ్యాన్ని ప్రతి కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున లెక్కగట్టి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. డబ్బులు ఆదా అయితే కుటుంబంలో సభ్యుల అవసరాలు తీరుతాయన్న ఆలోచనతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం లబ్ధిదారుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు ప్రతినెల ఆ విధులు చెల్లిస్తుందని వివరించారు. వడ్డీ లేని రుణాల కింద రాష్ట్రంలోని మహిళలకు 27 వేల కోట్ల విలువైన చెక్కులను ఇప్పటికే పంపిణీ చేశామన్నారు. ఎన్ని సంఘాలు ఏర్పాటు చేసుకున్న, ఎన్ని వేల కోట్లయినా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారితో సోలార్ విద్యుత్ ఉత్పత్తి, పెట్రోల్ బంకుల నిర్వహణ, కుటీర పరిశ్రమలు పెట్టించడం, బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ రుణాలు ఇప్పించడం వంటి పనులు చేపట్టామన్నారు. నగరంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పించాము మహిళల పక్షాన ప్రతి నెల ఆర్టీసీకి ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. ఉత్పత్తి రంగానికి కావలసింది నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు ఇ0దుకు అవసరమైన అన్ని రకాల చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ముందుకు పోతుందని ఫలితంగా రాష్ట్రంలో కుటుంబ జీవన పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలంటే స్కిల్స్ ఉన్న కోర్సులు నేర్పించాలి అందుకే రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని, ఇవన్నీ కార్పొరేషన్లు, మున్సిపల్ కేంద్రాల్లోనే ఉన్నాయని తెలిపారు. రాబోయే 50 సంవత్సరాలకు మధిర పట్టణ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి రాజకీయాలు వద్దు.. అభివృద్ధి మాత్రమే ప్రధానం అన్నారు. వరద నీరు మధిర పట్టణంలోకి రాకుండా భారీ రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని, వైరా నదినీ టూరిజం ప్రాజెక్టుగా అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, ఫుడ్ కోర్ట్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక స్మశాన వాటిక, మురుగునీరు కనబడకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, భారీ వర్షాలు వరదలు వచ్చిన విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా అండర్ గ్రౌండ్ కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరా ఒంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మురుగునీరు, వరద నీరు కలిసి పారకుండా శుద్ధి చేసి బయటకి వదిలేందుకు ఎస్టిపి నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. మధిర పట్టణానికి ప్రవేశించే మార్గాల్లో ఆహ్లాదకర వాతావరణ ఉండేందుకు పార్కులు నిర్మిస్తున్నామని తెలిపారు. మై మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 09 నేటి శుభోదయ : మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుండి హాజరైన సెక్యూర్ సెల్ ఆఫీసర్ మంద మకరంద్ తో కలిసి కలెక్టర్ సోమవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై చర్చించారు.ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి,డిస్ట్రిబ్యూషన్ సెంటర్ తో పాటు స్ట్రాంగ్ రూమ్ లు,కౌంటింగ్ హాళ్ళను పరిశీలించారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయాలని,నిర్ణీత సమయానికి ఎన్నికల సిబ్బంది అందరూ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకునేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.స్ట్రాంగ్ రూమ్ లు,కౌంటింగ్ హాళ్ల వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రతతో పాటు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని,అనుకోని రీతిలో ఏదైనా అగ్ని ప్రమాదం వంటివి సంభవిస్తే వెంటనే మంటలను ఆర్పివేసేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు,విద్యుత్, ర్యాంపులు,మరుగుదొడ్లు,షామియానా వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని,ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలను తు.చ తప్పక పాటించాలన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ సమయంలో చెక్‌లిస్టు ప్రకారం అందజేయాలని,పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, గట్టిబందోబస్తు ఏర్పాట్లు ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ స్ట్రాంగ్ రూంలకు తరలించి,కౌంటింగ్ రోజున నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు జరపాలని సూచించారు.పోస్టల్ బ్యాలెట్ బాక్సులను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ లకు వేసిన సీళ్లను,పోలీసు బందోబస్తును కలెక్టర్ పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్,కౌంటింగ్ ప్రక్రియలను దృష్టిలో పెట్టుకుని పాలిటెక్నిక్ కళాశాలలోని వివిధ గదులతో పాటు,పరిసరాలను కూడా శుభ్రం చేయించాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ను ఆదేశించారు. ఇదిలాఉండగా



క్షేత్రస్థాయి పరిశీలనకు ముందు సెక్యూర్ సెల్ ఆఫీసర్ మంద మకరంద్ కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ లు అంకిత్,కిరణ్ కుమార్, ఎన్నికల పరిశీలకులు సీహెచ్. సత్యనారాయణ రెడ్డి,ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావిలతో కలిసి నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిస్ట్రిబ్యూషన్,పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల పై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలను పూర్తి పారదర్శకతతో,తప్పిదాలకు తావు లేకుండా నిర్వహించాలని మంద మకరంద్ సూచించారు.కలెక్టర్ వెంట నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా సెలవు ప్రకటన

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 09 నేటి శుభోదయ : మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు వీలుగా జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న నిజామాబాద్,బోధన్,ఆర్మూర్,భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 11న బుధవారం పబ్లిక్ హాలిడే ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.పై మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,స్థానిక సంస్థలు,ప్రభుత్వ--ప్రైవేటు సంస్థలు,విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ,ప్రైవేట్ రంగ సంస్థలు,వ్యాపార సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్,1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.కాగా,ఎన్నికల పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లుగా వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు,విద్యా సంస్థలకు ఫిబ్రవరి10 మంగళవారం కూడా సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా,ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ హాల్స్ గా వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థల భవనాలకు లెక్కింపునకు ముందు రోజు అయిన ఫిబ్రవరి 12 గురువారం,కౌంటింగ్ నిర్వహించబడే ఫిబ్రవరి 13న శుక్రవారం రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ వెల్లడించారు.ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## సినిమా-నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి ఫిబ్రవరి-09 నేటి శుభోదయ: సినిమా , నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 3 నెలల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, డిజిటల్ డిజైన్ ఢ సోషల్ మీడియా మేనేజ్మెంట్ , కన్స్ట్రక్షన్ సేఫ్టీ, మెకానికల్, కన్స్ట్రక్షన్ ఎలక్ట్రిషన్ ఎన్విరాన్మెంటల్, సర్వేయర్, సూపర్వైజర్, మెకానికల్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫినిషింగ్ స్కూల్ ప్రోగ్రాం వివిధ కోర్సులలో నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సినిమా కోర్సు కు 10వ తరగతి, నిర్మాణరంగ కోర్సులకు డిప్లమా, ఐటిఐ, బీటెక్ ఉత్తీర్ణత ఉండాలని, హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కోర్సు పట్ల ఆసక్తి గలవారు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 225 లో గల జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో సంబంధిత ధృవ పత్రాలతో తమ పేర్లు ఫిబ్రవరి 20 లోపు నమోదు చేసుకోవాలని , ఇతర వివరాలకు 9963313318, 9000294176 నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 09 నేటి శుభోదయ : మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డిల సమక్షంలో సోమవారం పూర్తి చేశారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు.ఎన్నికలు నిర్వహించవలసి ఉన్న నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్,ఆర్మూర్,భీంగల్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,సహాయ ప్రిసైడింగ్ అధికారులను మూడవ ర్యాండమైజేషన్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు.ర్యాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సాహాయం అందజేత

### వెంకటాపూర్ సర్పంచ్ బూజురి పుష్పమ్మ అంజన్ రెడ్డి



తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం లోని వెంకటాపూర్ గ్రామనికి చెందిన వళ్ళు రాములమ్మ ఆదివారం చనిపోవడం జరిగింది. విషయాన్ని స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు సర్పంచ్ బూజురి పుష్పమ్మ అంజన్ రెడ్డి ద్వారా తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా దహన సంస్కారాల కోసం 3000-00 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి, ఉప సర్పంచ్ సోప్పరి శేఖర్, వార్డు సభ్యులు , నాయకులు తిరుమణి ఆంజనేయులు గౌడ్,ఆయిల్ లక్ష్మీనారాయణ గౌడ్, ఆయిల్ శంకరయ్య గౌడ్, ఆయిల్ చంద్రయ్య గౌడ్, ఢిల్లీ నిరంజన్, భాషమని మల్లేష్ , గొర్రె శ్రీను,సోప్పరి మల్లేష్, బాషమోని లక్ష్మీనారాయణ, జరప్లావత్ శ్రీను,జరప్లావత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అందిస్తాం

### చిగుళ్లపల్లి రమేష్



నేటి శుభోదయ వికారాబాద్ 09 ఫిబ్రవరి : 18వ వార్డు అభ్యర్థి చిగుళ్లపల్లి రమేష్ ప్రచారంలో జోరుగా ముందుకెళ్తున్నారు. ప్రజల మధ్య తిరుగుతూ తన లక్ష్యం పదవికోసం కాదని, సేవ చేయాలనే దృక్పథంతోనే వచ్చాను అని స్పష్టం చేస్తున్నారు. గెలిపిస్తే 18వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని భరోసా ఇస్తున్నారు. ముఖ్యంగా రిక్షాకాలనీ, బుడగజంగం కాలనీల్లో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించి, అక్కడ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తానని చెబుతున్నారు. రోడ్లు, డ్రైనేజ్, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అవసరాలను ప్రాధాన్యతగా తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తానని హామీ ఇస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని 18వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా విని, వెంటనే పరిష్కారం చూపే నాయకుడిగా ఉండాలన్నదే తన లక్ష్యమని చెప్పుతూ, మున్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 09 నేటి శుభోదయ: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోనీ ఉప వైద్యాధికారులు,ప్రోగ్రాం అధికారులకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ సమీక్ష సమావేశం నిర్వహించారు.క్షేత్రస్థాయిలో సిబ్బంది అందరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో,ఆరోగ్య ఉప కేంద్రాల్లో సమయపాలన పాటించాలని,వారి వారి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసేలా పిహెచ్సి స్థాయిలో డివిజన్ స్థాయిలో సమీక్షలు నిర్వహించాలని





తెలియజేశారు.ఆశాల ద్వారా కుష్ఠు నియంత్రణ కై చేయి ఇస్తే ఎల్సిడిసి సర్వే పెండింగ్లో ఉన్న పి హెచ్ సి లో త్వరగా పూర్తిచేయాలని,ప్రతి ఆశా గృహ సందర్శనలో భాగంగా స్పర్శ లేని మచ్చలను గుర్తించాలని కోరారు.క్షయ నియంత్రణలో భాగంగా క్షేత్రస్థాయిలో ఎక్స్రే నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు.మాతా,శిశు ఆరోగ్యాన్ని కాపాడుతూ మాతృ మరణాలు,శిశు,చిన్న పిల్లల మరణాలు జరగకుండా చూడాలని,గర్భిణీ స్త్రీలందరికీ నాలుగు విడతల్లో పరీక్షలు నిర్వహించాలని,పెండింగ్ లో ఉన్న గర్భిణీ స్త్రీల జాబితాలను సేకరించి ఫాలో అప్ చేయాలన్నారు.ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీలను గుర్తించి ప్రత్యేక పర్యవే క్షణ చేయాలని,ప్రసవ ప్రణాళికను పగడ్బందీగా నిర్వహించాలని కోరారు.అర్హులైన శిశువులందరికి 100% వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలని పెండింగ్ లో ఉన్న శిశువుల జాబితా సేకరించి పర్యవేక్షణ చేయాలన్నారు.జీవన శైలి వ్యాధుల నియంత్రణలో మెడికల్ ఆఫీసర్ లాగిన్ లో పెండింగ్ లేకుండా ఎంట్రీ చేయాలని,పాల్యేటివ్ కేర్ లో ఓపి,ఐపి,గృహముల వద్ద చికిత్స పొందిన వారి పేర్లతో కూడిన జాబితాను తయారు చేయాలన్నారు. డివిజన్ల వారీగా ఉన్న స్కానింగ్ కేంద్రాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఫార్మ్ ఎఫ్ ఆడిట్ చేయాలన్నారు.ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఎస్ ఫామ్,పిహెచ్సిలో ఎల్ ఫామ్ లో ఎంట్రీ జరిగేలా చూడాలన్నారు.రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా రిఫరల్ చిల్డ్రన్స్ యొక్క జాబితాను సిద్ధంగా ఉంచుకోవాలని,సామ్ మామ్ చిల్డ్రన్స్ ను పిహెచ్సి నుండి పోషకాహార లోప నివారణ చికిత్స కోసం అవసరమైన వారిని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని ఎన్నార్సికి రిఫర్ చేయాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా టీకాల అధికారి డాక్టర్ అశోక్,డి టి సి ఓ డాక్టర్ దేవి నాగేశ్వరి,జిల్లా ఉపవైద్యాధికారులు డాక్టర్లు రవీందర్,సమత,అశ్విని,ప్రోగ్రాం అధికారులు శ్వేత,వెంకన్న, సుప్రియ, సామ్రాట్, శిఖరా,చైతన్య,శ్రావ్య,పీఎంఓ రూప,డిహెచ్ఇ ఘన్పూర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యం

### 11వ వార్డులో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం
### వార్డు అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం
### కౌన్సిలర్ అభ్యర్థి కొలిచెలిమ భవాని కరుణాకర్

గజ్వేల్ నియోజకవర్గం 09 ఫిబ్రవరి 2026 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ విజయం తథ్యమని ఆ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొలిచెలిమ భవాని కరుణాకర్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం నాడు వార్డులో బిఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత



బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ నియోజకవర్గం సాధించిన అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నారని కొనియాడారు.




ప్రచారంలో భాగంగా గత ప్రభుత్వ విజయాలను వారు ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన గోదావరి త్రాగునీరు, వార్డుల్లో సీసీ రోడ్లు, 24 గంటల నాణ్యమైన కరెంటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం. జిల్లా ఆసుపత్రి, గర్భిణీల కోసం ప్రత్యేక మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఏర్పాటు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అత్యాధునిక 'ఎడ్యుకేషనల్ హబ్', నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, గజ్వేల్ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని వారు విమర్శించారు. అభివృద్ధి పనులన్నీ నిలిచిపోయాయని, ప్రజలు మళ్ళీ అభివృద్ధి వైపే మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ను దేశంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా నిలబెట్టిన ఘనత కేసీఆర్దేనని వారు స్పష్టం చేశారు. 11వ వార్డు ప్రజలు ముఖ్యంగా యువత మహిళలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోసిన్, షేక్ హుస్సేన్, ఫకీర్, మహమ్మద్ హలీముద్దీన్, సమీర్, అల్తాఫ్, ఖలేదు, సాదక్,ఎక్బాల్, నజీర్, సాబెర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుదాం

### - ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పాలనను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, పాలకులు ప్రజా సంక్షేమాన్ని తుంగలో తొక్కి తమ ఆస్తులు పెంచుకోవడంపైనే దృష్టి సారించారని విమర్శించారు.ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ ఇంఛార్జిగా వ్యవహరించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన దగ్గర నుంచి సోమవారం ప్రచారం ముగిసే వరకు కూడా ఆయన కొత్తగూడెంలో మకాం వేసి బీఆర్ఎస్ శ్రేణులను మరింత ఉత్సాహపర్చారు,ప్రజలతో మమేకమై ముందుకు సాగారు.కార్పోరేషన్



పరిధిలోని 60 డివిజన్లను రెండుసార్లు చుట్టి ప్రచారం నిర్వహించారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు రాఘవ, మునిసిపల్ మాజీ ఛైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర ప్రముఖుల సమన్వయంతో ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు.ఎంపీ రవిచంద్ర పలు బస్తీలు,కాలనీల్లో మండుటెండను సైతం లెక్కచేయకుండా కాలినడకన ఇల్లిల్లూ తిరిగి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులకు ఘన విజయం చేకూర్చాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ప్రచారం సందర్భంగా ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ సర్కార్ తప్పిదాలను తూర్పారబట్టారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి,ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలను వివరించారు. ఎలాగైనా గద్దెనెక్కాలనే కుయుక్తితో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అడ్డగోలు హామీ లిచ్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయలేక "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతున్నారన్నారు.ఇందులో భాగంగానే మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగిపోయినట్లు,ఫోన్స్ ట్యాపింగ్ అయ్యాయని,ఈ ఫార్ములా కార్ రేసింగులో అక్రమాలు జరిగాయంటూ మహానేత కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిన తీరును ఎంపీ రవిచంద్ర మరోమారు ప్రజల దృష్టికి తెచ్చారు. ముఖ్యమంత్రి,మంత్రుల ప్రోద్బలంతో పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ఎంపీ వద్దిరాజు ఎన్నికల ప్రచారంలో ఎండగట్టారు.మంత్రి పదవులు ఇవ్వకుండా లంబాడీలు, మున్నూరుకాపులు, యాదవులు, రజకులకు కాంగ్రెస్ పాలకులు చేసిన అన్యాయాన్ని ఆయన నిలదీశారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో ఆడిన నాటకాలను ఎంపీ రవిచంద్ర వివరించారు.రిజర్వేషన్ల పెంపుదల కోసం పార్లమెంటులో తాను ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్, బీజేపీలు మద్దతు నివ్వకుండా బీసీల పట్ల చూపుతున్న వివక్షను ఎంపీ రవిచంద్ర ఓటర్లకు విడమర్చి చెప్పారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్,బీజేపీలు ప్రాంతీయ పార్టీలను ఎదగకుండా కుట్రలు చేస్తున్నాయని ఆయన దుయ్యబట్టారు.బడేభాయ్ మోడీతో చోటాభాయ్ రేవంత్ కలిసి పోయి బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా కుయుక్తులు పన్నుతున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, నిధులు



మంజూరు చేయించడంలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు పార్టీలకు చెందిన 16 మంది ఎంపీలు విఫలం చెందారన్నారు.రేవంత్ రెడ్డి 66 సార్లు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసి కూడా రాష్ట్రానికి నిధులు రాబట్టలేదని ఎంపీ రవిచంద్ర విమర్శించారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టడమే కాకుండా అన్ని విధాలా అభివృద్ధి చేసి దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన మహానేత కేసీఆర్ ముఖం చూసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## కాలుజారి నీటిలో పడి మృతి - కేసు నమోదు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. కేశంపేట గ్రామానికి చెందిన ఢిల్లీ శేఖర్ (45) మక్కా చేనుకు నీళ్లు కట్టడానికి వెళ్లి కాలుజారి నీటిలో పడి మృతి చెందాడు. సీఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం, ఢిల్లీ శేఖర్ కూలి పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. మద్యం సేవించే అలవాటు ఉండటంతో ఆరోగ్యం క్షీణించినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన మఠం శేఖరయ్య పొలానికి నీళ్లు కట్టే సమయంలో ఈ ప్రమాదం జరిగిందన్నారు. మృతుని అన్న సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

## త్రాగు నీటి కోసం ప్రజల నిరసన

### గ్రామ పంచాయతీ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు.



నేటి శుభోదయం వెలుగోడు : నంద్యాల జిల్లా ప్రతినిధి.: వెలుగోడు పట్టణం లోని కాలేజీ బైపాస్ రోడ్డు లో చెంచు కాలనీ వద్ద 20 రోజులు గా సక్రమంగా త్రాగు నీరు రావడం లేదంటూ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ప్రజలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. జల జీవన్ మిషన్ కింద కొత్త పైపు లైన్ వేస్తున్నారు. పాత పైపు లైన్ ద్వారా నీరు సక్రమంగా అందుతుండేవి, కొత్త పైపు లైన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి అంటూ కొత్తవి కనెక్షన్ లు ఇచ్చారు. పథకం ప్రారంభం కాకముందే కొళాయి కనెక్షన్ లు ఇవ్వడం వల్ల అందరికి నీళ్లు చాలడం లేదు. దింతో ఈ పరిస్థితి వచ్చిందంటూ సర్పంచ్ జైపాల్ తెలిపారు. నీటి కొరత ఇబ్బంది ఉన్నందున నీటి ట్యాంకర్ పంపించి నీళ్లు సరఫరా చేస్తానంటూ తెలిపారు. దింతో ప్రజలు శాంతించి వెళ్లారు.

# పులకించిన నిమ్మకూరు..

## అట్టహాసంగా గురుమూర్తి ప్రమాణస్వీకారోత్సవం



- టీడీపీ జిల్లా పగ్గాలు చేపట్టిన వీరంకి వెంకట గురుమూర్తి
- భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు
- జయహో బీసీ.. జయహో గురుమూర్తి అంటూ నినాదాల హోరు
- సీలకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంపై హర్షాతిరేకాలు
- నా బలం, బలగం టీడీపీనే - గురుమూర్తి

పామర్రు (నిమ్మకూరు) (అజయ్ నారగాని - నేటి శుభోదయ) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్వగ్రామమైన నిమ్మకూరు తెలుగు తమ్ముళ్లతో పులకించింది. పుణ్య దంపతులైన ఎన్టీఆర్ - బసవతారకం పాదాల చెంతన జరిగిన తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేలాది మంది తెలుగు తమ్ముళ్ల హర్షధ్వానాల మధ్య టీడీపీ జిల్లా అధ్యక్షునిగా వీరంకి వెంకట గురుమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. గురుమూర్తితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, ఇతర కార్యవర్గ సభ్యులచే రాష్ట్ర



గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీ రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు తదితర ముఖ్య నేతలు కూడా హాజరై గురుమూర్తి నేతృత్వంలోని నూతన కార్యవర్గానికి శుభాభినందనలు తెలిపారు. తొలుత పామర్రులోని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా నివాసం నుండి నిమ్మకూరు వరకు గురుమూర్తి భారీ ర్యాలీగా తరలి వచ్చారు. ఈ ర్యాలీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు అడుగడుగున హారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు. ప్రధాన కూడళ్లలో గజమాలలతో ఘన స్వాగతం పలికారు. వేలాది మంది తెలుగు తమ్ముళ్ల జేజే నినాదాల మధ్య ప్రమాణస్వీకారోత్సవ ర్యాలీ సాగింది. నిమ్మకూరు చేరుకోగానే ఎన్టీఆర్ - బసవతారకం పుణ్య దంపతులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



వెనుకబడిన తరగతులకు చెందిన గురుమూర్తికి టీడీపీ జిల్లా పగ్గాలు అప్పగించడంపై బీసీ వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి. జయహో బీసీ. జయహో గురుమూర్తి అంటూ ప్రమాణస్వీకారోత్సవ సభలో గురుమూర్తి సైన్యం జేజే నినాదాలు చేసింది. నా బలం.. నా బలగం టీడీపీనే - గురుమూర్తి మీలో ఒకడిగా ఉంటూ మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. నా బలం, నా బలగం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. బడుగు బలహీన వర్గానికి చెందిన తనకు రాజకీయ జీవితం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గా అవకాశం ఇవ్వడమే కాకుండా టీడీపీ జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు. ఎంతో మంది రాజకీయ ఉద్దండులు అలంకరించిన తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ పగ్గాలను చేపట్టడం గర్వంగా తనకు ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళతామన్నారు. ప్రభుత్వానికి, పార్టీకి వారధిగా ఉండి కార్యకర్తల సంక్షేమానికి పాటుపడతానన్నారు. అన్న ఎన్టీఆర్ నాకు రాముడు అయితే చంద్రబాబు దేవుడు అని, నారా లోకేష్ మహా యోధుడు అని అన్నారు. అటువంటి వారి నాయకత్వంలో తాను స్వీకరించిన టీడీపీ జిల్లా అధ్యక్ష పదవిని పదవిగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని ఒంటి చేతితో నడపగలిగే యోధుడు నారా లోకేష్ అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో టీడీపీ పతాకాన్ని రెపరెపలాడిస్తానన్నారు. అదే సమయంలో చంద్రబాబు, లోకేష్ ను ఎవరైనా వ్యక్తిగతంగా విమర్శిస్తే ఉప్పెనలా తిరగబడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో దాడుల సంస్కృతికి తెర తీసింది నాటి ముఖ్యమంత్రి జగన్ కాదా అని ప్రశ్నించారు. నాడు మంత్రి పదవి కోసం చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడికి వెళ్లిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు.



అటువంటి వ్యక్తి నేడు చంద్రబాబు, లోకేష్ లపై అవాకులు చవాకులు పేలుతున్నాడని గురుమూర్తి మండిపడ్డారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్, ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, గద్దె రామ్మోహనరావు బోడె ప్రసాద్ తనయుడు బోడె వెంకట్ రామ్ .రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, చైర్మన్లు నాగవంశ, కార్పొరేషన్ చైర్మన్ ఎర్రబోతు రమణ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్మికుల అభివృద్ధి కార్పొరేషన్





చైర్మన్ గుంటుముక్కల రఘురామ కృష్ణా రాజు, జోనల్ కోఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు, జోనల్ కోఆర్డినేటర్ తమ్మిశెట్టి రమాదేవి, వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు కొల్లుబోయిన శ్రీనివాస్, యాదవ్ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వెలగపూడి శంకర్ బాబు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పితా గోపీచంద్, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాలాజీ, రాష్ట్ర రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమ శెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర బట్రాజు సాధికార కమిటీ కన్వీనర్ ఆంజనేయరాజు, రాష్ట్ర తొగట క్షత్రియ కన్వీనర్ మడక చక్రధర్, రాష్ట్ర సగర సాధికార కన్వీనర్ జంపాన వీర శ్రీనివాస్, గుంటూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు ఏఎంసీ చైర్మన్లు బిసి సెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.







# మహా యోధుడు నారా లోకేష్







ప్రమాణస్వీకార మహోత్సవంలో వీరంకి వెంకట గురుమూర్తి

-నిమ్మకూరులో టీడీపీ జిల్లా అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసిన గురుమూర్తి

నారా లోకేశ్ నాయకత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నా..

-రానున్న రోజుల్లో జిల్లాలో టీడీపీ మరింత బలోపేతం చేస్తా

-స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండాను రెపరెపలాడిస్తా

కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తా

పామర్రు (నిమ్మకూరు), ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): అన్న ఎన్టీఆర్ రాముడైతే ఆయన మనవడుగా పుట్టిన నారా లోకేష్ ఓ మహా యోధుడు అని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం స్వర్గీయ ఎన్టీఆర్ స్వగ్రామమైన పామర్రు మండలం నిమ్మకూరు గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా అధ్యక్షునిగా వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా గోపు సత్యనారాయణతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులతో రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రమాణస్వీకారం చేయించారు. ఎన్టీఆర్ - బసవతారకం పుణ్య



దంపతుల విగ్రహాల సాక్షిగా జరిగిన ఈ ప్రమాణస్వీకార మహోత్సవానికి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఎన్టీ రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ, మంత్రులు ఎస్ సవిత, కొలుసు పార్థసారథి, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో గురుమూర్తి మాట్లాడుతూ తాతకు తగ్గ మనవడుగా, తండ్రికి తగ్గ తనయుడుగా నారా లోకేశ్ రాణిస్తున్నారన్నారు. ఓ పక్క అభివృద్ధి, మరోపక్క రాజకీయ ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని ఒంటి చేత్తో నడపగల సత్తా ఉన్న నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. అటువంటి నాయకుడి నాయకత్వంలో టీడీపీ జిల్లా అధ్యక్షునిగా వ ని చేసే అవకాశం కల్పించిన అధినేత చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఇప్పటి వరకు టీడీపీనే నా బలం, బలగంగా పని చేశానని, రానున్న రోజుల్లో కూడా అదే విధంగా పని చేస్తానన్నారు. మీ ఇంటి బిడ్డగా ఉంటూ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు అందరినీ సమన్వయం చేసుకుని కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గా అవకాశం ఇవ్వడమే కాకుండా టీడీపీ జిల్లా అధ్యక్షునిగా ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు. ఎంతో మంది రాజకీయ ఉద్దండులు అలంకరించిన తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ పగ్గాలను చేపట్టడం గర్వంగా తనకు ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళతామన్నారు. ప్రభుత్వానికి, పార్టీకి వారధిగా ఉండి కార్యకర్తల సంక్షేమానికి





పాటుపడతానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో టీడీపీ పతాకాన్ని రెపరెపలాడిస్తానన్నారు. అదే సమయంలో చంద్రబాబు, లోకేష్ ను ఎవరైనా వ్యక్తిగతంగా విమర్శిస్తే ఉప్పెనలా తిరగబడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో దాడుల సంస్కృతికి తెర తీసింది నాటి ముఖ్యమంత్రి జగన్ కాదా అని ప్రశ్నించారు. నాడు మంత్రి పదవి కోసం చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడికి వెళ్లిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. అటువంటి వ్యక్తి నేడు చంద్రబాబు, లోకేష్ లపై అవాకులు చవాకులు పేలుతున్నాడని గురుమూర్తి మండిపడ్డారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్, , ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, గద్దె రామ్మోహనరావు బోడె ప్రసాద్ తనయుడు బోడె వెంకట్ రామ్ .రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు చైర్మన్లు నాగవంశ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రబోతు రమణ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్మికుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గుంటుముక్కల రఘురామ కృష్ణా రాజు జోనల్ కోఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు జోనల్ కోఆర్డినేటర్ తమ్మిశెట్టి రమాదేవి వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వెలగపూడి శంకర్ బాబు రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పితా గోపీచంద్ రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాలాజీ రాష్ట్ర రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమ శెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర బట్రాజు సాధికార కమిటీ కన్వీనర్ ఆంజనేయరాజు రాష్ట్ర తొగట క్షత్రియ కన్వీనర్ మడక చక్రధర్ రాష్ట్ర సగర సాధికార కన్వీనర్ జంపాన వీర శ్రీనివాస్ గుంటూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మరియు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు ఏఎంసీ చైర్మన్లు బిసి సెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.